జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 186 విశాఖపట్నం | మంగళవారం 07 మార్చి 2023 | 8 పేజీలు | వెల : 5.00

## మార్చి 26 న రాజ్యాధికారం అనే అంశం పై 100 కులాల నాయకులతో

# పార్స్ ఆధ్వర్యంలో ఒకరోజు సదస్సు...

**ప్రతీ పౌరుడికి రాజ్యాధికారం దక్కడమే పార్స్ లక్ష్యం...**

**వ్యక్తులు శాశ్వతం కాదు...**

**బహుజన రాజ్యాధికారం సాధించడమే పార్స్ అంతిమ లక్ష్యం...**

**ప్రజాపాలనతో పార్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ తట్టి అర్జున్ రావు...**



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):దేశంలో అధిక సంఖ్యాకులైన బహుజనులకు రాజ్యాధికారం సాధించడమే ఏకైక లక్ష్యంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) పనిచేస్తుందని,కులాల ఐక్యత కోసం 100 కులాల నాయకుల తోటి రాజ్యాధికారం అనే అంశం పై పార్స్ ఆధ్వర్యంలో ఈ నెల 26 న విజయవాడలో ఒకరోజు సదస్సు ను నిర్వహించనున్నట్లు పార్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ తట్టి అర్జున్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ బిసి,ఎస్ సి, ఎస్ టి, మైనార్టీ కులాలకు సరైన ప్రాతినిధ్యం నేటికీ కరువైందని, చట్ట సభలలో తమ తరపున ఒక్క సభ్యుడు కూడా ప్రాతినిధ్యం వహించని కులాలు



ఎన్నో ఉన్నాయన్నారు. పార్స్ అధికారంలోకి రావడంతోనే అన్ని కులాల వారికి సమ న్యాయం జరిగేలా చూస్తామన్నారు. వ్యక్తులు శాశ్వతం కాదని, నేను వెళ్ళిపోతే ఉద్యమం ఆగిపోతుందని ఎవరైనా అనుకుంటే అది వారి అమాయకత్వమే అవుతుందని, పార్స్ లోకి కొందరు వస్తారు కొందరు వెళతారు మా పార్స్ సిద్ధాంతాలు నచ్చిన వాళ్ళు ఉంటారు నచ్చని వాళ్ళు వెళ్ళిపోతారు . పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఒక మహా సంకల్పంతో స్థాపించినటువంటి సంస్థ బహుజన రాజ్యాధికారం సాధించడమే దీని అంతిమలక్ష్యం గా బహుజనులంతా ఒక ఉద్యమంలా ముందుకు రావాలన్నారు. బహుజనులందరిని ఏకతాటి పైకి తెచ్చి దేశ భవితవ్యం బహుజనులదే అని చేసి చూపించడమే పార్స్ ఆశయం అని తెలిపారు. ఇప్పటికే మండలం, జిల్లా, నియోజకవర్గం వారీగా కమిటీ లను ఏర్పాటు చేసి ఆ కమిటీ లలో ప్రతీ ఏడు కులాల వారికి ప్రాతినిధ్యం వహించేలా చేస్తూ అందరిని నాయకులుగా పార్స్ తయారు చేస్తుందన్నారు. ప్రతీ ఒక్క పనిలో మహిళలకు సముచిత స్థానం కల్పించేలా పార్స్ కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా 26 న జరగనున్న సదస్సులో బహుజనులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తట్టి అర్జున్ రావు పిలుపునిచ్చారు.

# మండే వేసవిపై మోదీ సమీక్ష..

## పంటలపై ప్రభావం గురించి అధికారుల ప్రజెంటేషన్



న్యూఢిల్లీ, : ప్రతికూల వాతావరణం కారణంగా ఆహార ధాన్యాల కొరత రాకుండా వీలైనంత ఎక్కువ నిల్వ చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కు సూచించారు. ఈ ఏడాది వేసవి తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ నిపుణుల వస్తున్న హెచ్చరికల నేపథ్యంలో సోమవారం ఆయన తన నివాసంలో అత్యున్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రధాన మంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ, కేబినెట్ సెక్రటరీ, హోం సెక్రటరీ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి, వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి, భూ విజ్ఞాన శాస్త్ర విభాగం కార్యదర్శి, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్డీఎంఏ) సభ్య కార్యదర్శి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత అధికారులు రానున్న కొన్ని నెలల్లో వాతావరణం ఎలా ఉంటుందన్న విషయంతో పాటు ఇప్పటికే దేశంలో పలు ప్రాంతాల్లో సాధారణం కంటే అధికంగా పెరిగిన ఉష్ణోగ్రతల గురించి ప్రధాన మంత్రికి ప్రజెంటేషన్లతో సహా వివరించారు. రబీ పంటపై ప్రతికూల వాతావరణ పరిస్థితుల ప్రభావం గురించి కూడా అధికారులు ప్రధానికి తెలియజేశారు. ఈ క్రమంలో పంటలకు సాగు నీటి లభ్యత, సరఫరా, పశువులకు దాణాతో పాటు తాగునీటి లభ్యత వంటి అంశాలపై ప్రధాని సమీక్షించారు. అలాగే వాతావరణంలో వేడి తీవ్రత పెరగడం వల్ల ప్రజారోగ్యంపై ప్రభావం, వేడి కారణంగా తలెత్తే విపత్తుల నిర్వహణ, వివిధ రాష్ట్రాల సన్నద్ధత, ఆస్పత్రుల్లో తగిన మౌలిక వసతులు వంటి అంశాల గురించి కూలంకశంగా చర్చించారు. మండు వేసవి నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు, వైద్య నిపుణులకు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలు వంటి స్థానిక సంస్థలకు, విపత్తు నిర్వహణ సిబ్బందికి విడివిడిగా సూచనలు, అవగాహన పెంపొందించే సమాచారాన్ని రూపొందించి పంపిణీ చేయాలని ప్రధాన మంత్రి అధికారులకు సూచించారు. తీవ్ర వేడి వాతావరణాన్ని ఎదుర్కోవడంపై చిన్నారులకు మల్టీమీడియా విధానంలో కొన్ని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కూడా సూచించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జింగిల్స్, షార్ట్ ఫిల్మ్స్, కరపత్రాలు సహా వివిధ మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. మరోవైపు భారత వాతావరణ శాఖకు కూడా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కొన్ని సూచనలు జారీ చేశారు. వాతావరణ హెచ్చరికలు, సూచనల గురించి వాతావరణ శాఖ ప్రతిరోజూ ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా సమాచారాన్ని విడుదల చేయాలని ఆదేశించారు. ప్రతి రోజూ వాతావరణం గురించి వివరించడంతో పాటు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలియజేయడం కోసం టీవీ ఛానెళ్లు, ఎఫ్.ఎం రేడియోల్లో ప్రత్యేకంగా కొంత సమయాన్ని కేటాయించే అంశంపై కూడా ప్రధాన మంత్రి అధికారులతో చర్చించారు.















# పునరుద్ధరించండి..లేదా అప్ గ్రేడ్ చేయండి..!

## స్పందనలో మాజీ సర్పంచ్ వినతి

### అధికారులు పట్టించుకోక పోవడం పై పలుమార్లు ఫిర్యాదులు

### పంచాయతీ పరిధిలో పిల్లలు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన




చీరాల, మార్చి 06, ప్రజాపాలన : చీరాల మండలం రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలో, గత మూడు దశాబ్దాలుగా విద్యను అందిస్తున్న ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తొలగించేసారని, తిరిగి ఆ పాఠశాలను పునరుద్ధరించాలని లేని పక్షంలో, ఆ పంచాయతీ పరిధిలోని ఎలిమెంటరీ స్కూల్‌ను అప్ గ్రేడ్ చేసి, ఉన్నత పాఠశాలగా మార్చాలని, మాజీ సర్పంచ్ మండా సత్యం స్పందనలో అర్జీ అందజేశారు.

**మూడు దశాబ్దాలుగా నడుస్తున్న హైస్కూల్ను తొలిగించేశారు**

1990లో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య చేతుల మీదుగా ప్రారంభించబడి, కొన్ని వేల మందికి విద్యను అందించిన, జేమ్స్ హైస్కూల్ ను, ఆకస్మికంగా తొలగించటం వలన, పంచాయతీ పరిధిలోని పిల్లలు విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

**ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోలేదు**

జేమ్స్ ఎయిడెడ్ స్కూల్ యాజమాన్యం వారు, ఎందుకు స్కూల్ ఆకస్మికంగా తొలగించారో, వివరణ కోరుతూ, అధికారులకు పలు సార్లు ఫిర్యాదు లు చేసినా, ఎవరు పట్టించుకోకపోవడం కడుశోచనీయమన్నారు.

**పంచాయితీ నుండి మున్సిపల్ పరిధిలోకి వెళ్లలేక ఇక్కట్లు**

పంచాయతీ పరిధిలో తొలగించిన స్కూల్ ను, మున్సిపల్ పరిధిలోని బోస్ నగర్ లోకి మార్చారని, కానీ రోడ్డు దాటి అవతల వైపుకి వెళ్లేందుకు, చాలామంది విద్యార్థినీ, విద్యార్థులు వెనకంజ వేయటం బాధగా ఉందని, తద్వారా విద్యార్థులు, విద్యకు దూరమయ్యే ప్రమాదం పొంచి ఉందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

**అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలి**

స్కూల్ ని ఆకస్మికంగా ఎందుకు తొలగించారో, ఫిర్యాదు చేసినా పట్టీ, పట్టనట్లు వ్యవహరించిన అధికారులపై, ఆకస్మికంగా స్కూల్ తొలగించిన యాజమాన్యం పై, తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**పునరుద్ధరించండి లేదా అప్ గ్రేడ్ చేయండి**

తొలగించిన పాఠశాలను తిరిగి పంచాయతీ పరిధిలోనే పునరుద్ధరించాలని, లేదా పంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలను అప్ గ్రేడ్ చేసి, హైస్కూల్ గా మార్చాలని, రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ మండా సత్యం అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర



కైకలూరు, మార్చి 6 (ప్రజాపాలన ప్రతినిధి) : ఏలూరు జిల్లా కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామంలో కొలువై ఉన్న శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా పద్నాగవరోజు సోమవారం ఉదయం 5 గంటల నుండి 6 గంటల వరకు పాత్రద్రవ్య స్థాపన, చండీ పారాయణ శ్రీ పెద్దింటి అమ్మవారికి ఖడ్గ నామపూజ, చండీ హెూమం, బలిహరణ, పుష్పాలంకరణ, దీప, ధూపసేవ, హారతి, బాలభోగం, మంత్ర పుష్పం, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం వివిధ జిల్లాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకుని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. సోమవారం అమ్మవార్లకు వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ చేసిన దాతలు పూళ్ళ గ్రామానికి చెందిన కల్లి నారాయణ అప్పారావు, కృష్ణశ్రీ దంపతులకు ఆలయ అర్చకులు విశేష పూజలు జరిపించి శేష వస్త్రములతో వారిని సత్కరించారు. సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి పంచహారతులు, రాత్రి 7 గంటలకు తెనాలికి చెందిన గాన కోకిల ఎ.వి. సుబ్బారావు కుమారుడు ఆదినారాయణ అధ్వర్యంలో శ్రీ దుర్గాభవాని నాట్యమండలి వారిచే రుక్మిణీ కళ్యాణం నాటక ప్రదర్శన జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి. గోపాలరావు తెలిపారు.

## అంగనవాడి కేంద్రాలలో మంచి పోషక ఆహారం ఇచ్చినందుకు జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మార్చి 6 (ప్రజాపాలన ప్రతినిధి):క్రిస్టియన్ పాలెం అంగన్వాడీ కేంద్రం నందు తల్లి పిల్లల అవగాహన సదస్సు నరసరావుపేట బరంపేట సెక్టార్ లోని క్రిస్టియన్ పాలెం అంగన్వాడి సెంటర్ నందు వయసుకు తగ్గ ఎత్తులేని పిల్లలు పిల్లల యొక్క తల్లులతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ కె గౌసియా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం నందు ఉన్న పిల్లలకు మంచి పౌష్టికాహారము కోడిగుడ్లు మరియు నాణ్యమైనటువంటి ఆహారాన్ని ఇచ్చి పిల్లలను పిల్లలను మంచి చదువు నేర్పించి వారు భావితరాలకు ఆదర్శమూర్తులుగా ఉండేటట్లుగా అంగన్వాడి కేంద్రం టీచర్లు విద్య బోధించడం శుభ పరిణామం అని కొనియాడినారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వైద్యం కోసం కోట్ల రూపాయల ఖర్చు పెట్టాడని అంగన్వాడి స్కూల్ కోసం కోట్ల రూపాయల ఖర్చుపెట్టి విద్యను ఆశించే బిడ్డలకు ఆదుకుంటున్నాడని అన్నాడు ప్రతి అంగన్వాడి సెంటర్లో రోజుకు ఒక రకంగా పోషకాహారం పెడుతూ పిల్లలను ఆరోగ్యానికి కృషి చేస్తున్నారని అన్నారు. నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తూ అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలను ఏర్పాటు చేస్తూ పిల్లలకే పోషక ఆహారంలో రాజీ లేకుండా ఇవ్వటం ప్రతి తల్లిదండ్రి సీఎం జగన్కు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గౌస్యయ తెలిపారు. ఈ కార్యక్రమము నందు ఏఎన్ఎం మహాలక్ష్మి , ఆశా వర్కర్ కోటేశ్వరమ్మ ,ఏ డబ్ల్యు డబ్ల్యు పి కల్పనా జయకుమారి బొమ్ము రాజ్యలక్ష్మి వై స్వరూపారాణి, సిహెచ్ లక్ష్మి మరియు పంగులూరి జయమ్మ విద్యార్థి తల్లి తండ్రులు పాల్గొన్నారు.


## పాస్‌పోర్ట్ పోయింది

మండల కేంద్రమైన జగ్గంపేట గ్రామానికి చెందిన షేక్ నూర్జహాన్ (42) భర్త షేక్ షఫీ చెందిన పాస్పోర్ట్ పోయింది 10 రోజుల కిందట జగ్గంపేటలో పనిమీద మార్కెట్ కి వచ్చినప్పుడు హ్యాండ్ బ్యాగ్ లో ఉన్న పాస్పోర్ట్ పడిపోయినది పాస్పోర్ట్ నిమిత్తం పది రోజులుగా విచారించగా ఎక్కడ దొరకలేదు కావున నా యొక్క పాస్పోర్ట్ దొరికిన వారు తిరిగి మాకు అప్పగించవలసిందిగా కోరుచున్నాము.




ఇట్లు
షేక్ నూర్జహాన్.
జగ్గంపేట గ్రామం
ఫోన్ : 9542207747


## ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ డైరీని ఆవిష్కరించిన ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రూపొందించిన 2023 డైరీని ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ డైరీని తమ సంఘ సభ్యులకు అందజేస్తామని తెలిపారు. ఈ సంధర్భంగా జర్నలిస్టులకు సంబంధించిన పలు అంశాలను కొమ్మినేనితో చర్చించారు. ప్రత్యేకించి జర్నలిస్టుల హెల్త్ కార్డు అమలులో ఎదురవుతున్న ఇబ్బందులను యూనియన్ సభ్యులు ప్రెస్ అకాడమి చైర్మన్ దృష్టికి తెచ్చారు. దీనిపై ఆరోగ్య శ్రీ ట్రస్ట్ సీఈవోని కలసి ఈ విషయమై చర్చించి సానుకూలంగా సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తామని కొమ్మినేని హామీ ఇచ్చారు.ప్రెస్ అకాడమి, విజయవాడ కార్యాలయంలో జరిగిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రెస్ అకాడమి కార్యదర్శి మామిడి పల్లి బాల గంగాధర తిలక్, చిత్రంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ వెంకట్రావ్, రాష్ట్ర నాయకులు బి గోరంట్లప్ప, విజయవాడ నగర అధ్యక్షకార్యదర్శులు కలిమిశ్రీ, ఎం బి నాథన్, కోశాధికారి జె వి శ్రీనివాసరావు,నాయకులు రాఘవేంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్ననపూడి లూర్ధుమాత దేవలయం మహోత్సవాలను విజయవంతం చేయాండి: ఫాదర్ ప్రశాంత్



గుడివాడ ప్రజాపాలన ప్రతినిధి: : 130 సంవత్సరాల చరిత్ర కల్గిన వెన్ననపూడి లూర్ధుమాత మహోత్సవాలను విజయవంతం చేయాలని వెన్ననపూడి విచారణ గురువు ఫాధర్ ప్రశాంత్ తెలిపారు. సోమవారం అయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 9,10,11 తేదిలలో నందివాడ మండలం వెన్ననపూడిలోని లూర్తుమాత మహోత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. 130 సంవత్సరాల క్రితం వెన్నపూడిలో లూర్ధుమాతగా మరియతల్లి దర్శనం ఇవ్వడం జరిగిందన్నారు. ఆ రోజులలో ఏలూరు, విజయవాడలకు చెందిన సుమారు 200 గ్రామలు ఉండేవన్నారు. నేడు పలు చోట్ల విచారణలు అవడం వల్ల వెన్నపూడి విచారణకు 6 గ్రామలు ఉన్నయాన్నారు. విజయవాడలోని గుణదల మాత దేవలయం వచ్చే ఏడాదికి 100 సంవత్సరాలు పూర్తి అవుతుందని, వెన్ననపూడి లూర్ధుమాత దేవలయం 130 సంవత్సరాలుగా మరియమాత ఉత్సవలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతానికి చెందిన ఎంతో మందికి తల్లి మరియ చేసిన అద్భుతాలు అనేక ఉన్నాయన్నారు. అందుకే దేశ విదేశలలో ఉన్న ఈ ప్రాంతానికి చెందని వారు తప్పని సరిగా మార్చి 9,10,11 తేదిలలో జరిగే ఉత్సవాలకు పాల్గొడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలకు 3రోజులలో సుమారు 3లక్షమంది భక్తులు పాల్గొనడం జరుగుతుందన్నారు. ప్రతి ఏడాది మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అయన తండ్రి జ్ఞాపకార్థం భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది లూర్ధుమాత దేవలయం, గృహలకు సుమారు 3లక్షలతో వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము ఫెయిట్ల్‌లు వేయించడం జరిగిందన్నారు. 3రోజుల పాటు పంచాయితీ అధికారులు, పోలీసులు ప్రతేకంగా శ్రద్ధ తీసుకుని భక్తులకు ఏంటువంటి అ సౌకర్యలు లేకుండా చూడండం జరుగుతుందన్నారు. శానిటేషన్ ఏర్పాట్లు, అరోగ్య కేంద్రలు 3రోజులు ప్రతేకంగా కౌంటర్‌ల ద్వార సేవలు చేయడం జరుగుతుందన్నారు. ఉత్సవాలను పురష్కరించుకుని ప్రతేకంగా ధర్మవిజయం, సిలువధారి, దనవంతుడు లాజర్ అనే గొప్ప బైబిల్ నాటకలను ప్రదర్శిండం, ఈ నెల 11వ తేది విజయవాడ పీఠాధిపతులు బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు సమిష్టి దివ్వపూజాబలి సమర్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే దేవలయం కమిటి సభ్యులు లూర్ధుమాత మహోత్పవాలకు అన్ని ఏర్పాలు పూర్తి చేయడం జరిగింనది ఫాదర్ ప్రశాంత్ తెలిపారు.

## ఏపిటిఎఫ్ అధ్వర్యంలో ఎంఆర్ఓ కార్యాలయం వద్ద ధర్నా



గుడివాడ ప్రజాపాలన ప్రతినిధి: : ఏపిటిఎఫ్ అధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంఆర్ఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర నాయకులు సోవేశ్వరమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.వి రామరావులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులుకు చెందిన 17 సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు సిపిఎస్ రద్దు చేయాలని, 3,4,5 తరగతుల విలీనాన్ని రద్దు చేయాలని, 12వ వేతన సంఘాన్ని నియమించాలని కోరుతు విన్నతి పత్రాన్ని తాహశీల్ధార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.సత్యనారయణ, వి.మోహనరావు, శ్రీనివాసరావు. జోన్సన్‌బాబు, శ్రీధర్, శాంతకుమారి, కుటుంబరావు. భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వలిని కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రశేఖర్



నరసాపురం, మార్చి 6 (ప్రజాపాలన ప్రతినిధి) :కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడును ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖర్ సోమవారం రామ్మోహన్ నాయుడు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల13 న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి స్థానిక ప్రజా ప్రతినిధులు అత్యధిక ఓట్లు వేసి గెలిపించే విధంగా కృషి చేయాలని రామ్మోహన్ నాయుడును చంద్రశేఖర్ కోరారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి ఎంపి రామ్మోహన్నాయుడితో బండారు భేటి



కొత్తపేట మార్చి 06 ప్రజాపాలన ప్రతినిధి :డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం నేత,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు ఈరోజుశ్రీకాకుళం ఎంపి రామ్మోహన్నాయు డు తో శ్రీకాకుళంలోని ఆయన కార్యాల యంలోభేటీ అయ్యారు.విషయానికొస్తే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవరావు ఎన్నికల ప్రచారం ముమ్మరంగా జరుగుతుంది. ఈ నేపథ్యంలోచిరంజీవి రావు గెలుపుకై జాతీయ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సోమవారం కొత్తపేట మాజీ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ప్రసార యాత్రలో పాల్గొన్నారు. తదుపరి ఈ సందర్భంగా శ్రీకాకుళం టైగర్ గా పేరు తెచ్చుకున్న ఎర్రమనాయుడు తనయుడు ప్రస్తుతం శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు ను బండారు కలిసి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావు విజయానికి దోహదపడే పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొత్తపేట నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## క్యూలైన్లను పర్యవేక్షణ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు



శ్రీకాళహస్తి ప్రజా పాలన న్యూస్ : శ్రీకాళహస్తీశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది. పౌర్ణమి కావడంతో పూజలకు అధిక మంది భక్తులు తరలివచ్చారు.శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వయంగా రద్దీ నియంత్రణకు పూనుకొని పర్యవేక్షణ చేపట్టారు. కంచు గడప వద్ద పర్యవేక్షణ చేస్తూ త్వరగా భక్తులకు దర్శనం అయ్యేలా చర్యలుచేపట్టారు.పాల్గణ మాసం లో పౌర్ణమి సోమవారం కావడంతో శ్రీకాళహస్తి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయంలో విపరీతమైన రద్దీ నెలకొనడం ఓవైపు అడ్డదారుల దర్శనాలకు వీఐపీలు పేరిట అధికంగా వెళుతున్న ఫిర్యాదులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షణ చేపట్టారు. కంచు గడప వద్ద పర్యవేక్షణ చేస్తూ క్యూలైన్లను క్రమబద్ధీకరిస్తూ త్వరగా దర్శనానికి వెళ్లేలా చర్యలు చేపట్టారు. విఐపి ల పేరిట ఎవరు వచ్చినా ప్రత్యేక దర్శన టికెట్లు కొనుగోలు చేసేలా చేశారు. క్యూలైన్లో రద్దీ అధికంగా ఉండడంతో చంటి బిడ్డల తల్లులు ఇబ్బంది పడుతూ ఉండటంతో వారికి ప్రత్యేకంగా దర్శనం ఏర్పాట్లు ను చైర్మన్ కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళరేవులో మిధున రెడ్డిను కలిసిన అయినవిల్లి జడ్పిటిసి సభ్యులు గన్నవరం శ్రీనివాసరావు



అయినవిల్లి మార్చి06 ప్రజాపాలన ప్రతినిధి :తాళ్ళరేవులో మిధున రెడ్డిను సోమవారం మర్యాద పూర్వకంగా అయినవిల్లి జడ్పిటిసి సభ్యులు గన్నవరం శ్రీనివాసరావు కలిసారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మంత్రులు ,ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు తో ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్ళరేవు లోసమావేశ నిమిత్తమై పెద్దిరెడ్డి మిధున రెడ్డి వచ్చారు. ఈ సమావేశానికి విచ్చిన రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ , బీసీ శాఖ మంత్రి చెల్లబోయిన వేణుగోపాల్ , రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ , ఎమ్మెల్స తోట త్రిమూర్తులు గార్లను మర్యాదపూర్వకంగా కలిసారు. ఆయనతోపాటు సహసర జడ్పిటిసి సభ్యులు, గేడ్డం సంపత్ రావు, పందిరి శ్రీహరి, నేల కిషోర్, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు తదితరులు ఈ చిత్రంలో ఉన్నారు.

## అలంకారప్రాయంగా పందుల సంరక్షణ కేంద్రం



పొన్నూరు మార్చి6( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు పట్టణంలో పందులు సంచారం నియంత్రించేందుకు ప్రభుత్వం కంపోస్ట్ యార్డులో వరాహ స్కీమ్ కింద రూ: 30 లక్షల వ్యాయంతో పందుల సంరక్షణ కేంద్రాన్ని 2019లో ఏర్పాటు చేసింది. ఈ కేంద్రంలో 40 గదులను నిర్మించి నిర్మించారు. ఇప్పటికీ ఆ కేంద్రంలో పందులు పెంపకం లేకపోవడంతో కేంద్రం అలంకారప్రాయంగా మారింది. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

## సాల్వేషన్ ఆర్మీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



పొన్నూరు మార్చి6( ప్రజాపాలన ప్రతినిధి) :పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామ సచివాలయంలో సాల్వేషన్ ఆర్మీ వైద్యశాల ఆధ్వర్యంలో మాజీ ఏఎంసీ యార్డ్ డైరెక్టర్ చింతలపూడి మురళి పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ప్రభుత్వ వైద్యశాల రిటైర్డ్ సూపర్డెంట్ డాక్టర్ రత్న రాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో 300 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పొన్నూరు పట్టణంలో అత్యాధునిక వైద్య సదుపాయంతో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారని అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్న సాల్వేషన్ ఆర్మీ హాస్పిటల్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ రత్న రాజు పేర్కొన్నారు.

## పట్టాలు ఇచ్చిన స్థలాలకు డబ్బులు ఇవ్వలేదు



గోకవరం ప్రజాపాలన మార్చ 6: పేదలకు పంపిణీ చేసిన పట్టాలకు సంబంధించిన స్థలాలకు డబ్బులు ఇవ్వలేదని తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ కొండ శ్రీను అన్నారు. సోమవారం గోకవరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోకవరం మండలం తంటికొండ గ్రామంలో జగనన్న ఇళ్ల స్థలాలు సుమారు 70 మందికి పట్టాలు ఇచ్చారని వారికి స్థలాలు చూపించలేదన్నారు. ఈ స్థలాల విషయమై తాసిల్దార్ శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్తే 70 మంది పేదలకు ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చిన మాట వాస్తవమేనని, అయితే ఆ స్థలానికి ప్రభుత్వం డబ్బులు పే చెయ్యాలని డబ్బులు ఇవ్వగానే ఇళ్ల స్థలాలు చూపిస్తామని తాసిల్దార్ శ్రీనివాస్ హామీ ఇచ్చారని కొండ శ్రీను తెలిపారు.

## తెలుగుదేశం పార్టీతోనే నవ్యాంధ్ర పునర్నిర్మాణం సాధ్యం

**ఇచ్ఛాపురం ఎన్నికల పరిశీలకులు కుడుపూడి సత్తిబాబు**



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి:తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును పట్టబుద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించి శాసనమండలికి పంపించాలని ఆ పార్టీ శెట్టిబలిజ సాధికార సమితి అధ్యక్షులు, ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు కుడుపూడి సత్తిబాబు కోరారు. సోమవారం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గం సోంపేట మండలంలో మాజీ జెడ్పిటిసి చంద్రమోహన్ ఆధ్వర్యంలో యూనిట్ ఇంచార్జ్ రేలా శ్రీనివాసరావు, మాజీ ఎం.పి.టి.సి బతకల జోగారావు, మాజీ సర్పంచ్ విన్నాల జగన్నాధరావు, మెంబర్ రత్నాల వాసుదేవరావు మరియు స్థానిక నేతలతో కలిసి సోంపేట టౌనులో డాబా కాలనీ, మెట్ట వీధి, తాళపత్ర, మామిడిపల్లి గ్రామం, రాజాం గ్రామం, పలాసపురం, పోర్ణం, శాసనం గ్రామాల్లో డోర్ టు డోర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్ర వాస్తవ పరిస్థితిని వివరించి, ఆగిన నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం తిరిగి ప్రారంభం కావాలంటే చంద్రబాబు వల్లే సాధ్యమని అందుకు మనమందరం ఆయనకు మద్దతు తెలుపుతూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అంతేకాకుండా ఉత్తరాంధ్రపై కన్నేసిన వైసీపీ నాయకుల నుండి ఈ ప్రాంతాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఇక్కడ అందరి ప్రజలపై ఉందని అభిప్రాయపడ్డారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తప్పకుండా అధికారం చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనం జగన్: మంత్రి కారుమూరి



భీమవరం, మార్చి 6 (ప్రజాపాలన ప్రతినిధి) :రాజకీయాల్లో విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. స్థానిక టౌన్ హాల్లో సోమవారం ఎంపీటీసీలు, జడ్పిటిసిలతో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మంత్రి కారుమూరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంపిక చేసిన అభ్యర్థులు కౌరు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్ లు ఈనెల 13న జరిగే ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఆయన స్పష్టంచేశారు. గత ఐదు సంవత్సరాల క్రిందట ఇవే ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఆనాడు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నిలబడిన అంగర రామ్మోహన్ రావు, పాందువ్వ శ్రీనివాసరాజులకు పోటీగా వైఎస్ ఆర్సిపి నుండి కూడా నామినేషన్ వేయాలని ఆలోచించడం జరిగిందని అయితే ఆనాడు వైసిపికి పూర్తి మెజార్టీ లేదు కాబట్టి తమకు సహకరించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరడంతో వైసిపి నామినేషన్ వేయలేదని గుర్తు చేశారు. నేడు వైసీపీకి పూర్తి మెజార్టీ ఉందని, తెలుగుదేశం పార్టీకి మెజార్టీ లేదని అయినప్పటికీ కూడా వైసీపీకి సహకరించకుండా విశ్వసనీయత లేకుండా తెలుగుదేశం పార్టీ నామినేషన్లు వేయించిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ మాయలో ఎవరూ పడవద్దని ఆయన సూచించారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నిలబడిన కౌరు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్ లను అఖండ మెజార్టీతో గెలిపించేందుకు ఎంపీటీసీలు, జడ్పిటిసిలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికలలో లబ్ధి పొందడానికి తెలుగుదేశం పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నినా ఫలితం ఉండదనే విషయాన్ని ఆ పార్టీ నాయకులు తెలుసుకోవాలని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు కౌరు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్ లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ విజయానికి అండగా నిలబడాలని కోరారు. తమకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, భీమవరం ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, పాలకొల్లు జడ్పిటిసి నడపన సూర్యనారాయణ, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, వైస్ ఎంపీపీ తిరుమాని గంగా భవాని, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, కన్వీనర్లు కోమటి రాంబాబు, మానుకొండ ప్రదీప్, చెల్లబోయిన సూర్య ప్రకాష్, కొల్లి ప్రసాద్, కోళ్ల బాలకృష్ణ, తిరుమాని ధనుంజయ, ఖండవల్లి వాసు, నాగరాజు శ్రీనివాస్ రాజు, కొట్టి కుటుంబరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పాలనలో విప్లవాత్మకమైన మార్పులు: అంబటి రాంబాబు



రెంటపాళ్ల :ప్రజా పాలన : పల్లెపాలన లో విప్లవాత్మకమైన మార్పులతో సంక్షేమాన్ని అందిస్తూ, ఆర్థిక స్వావలంబన మెరుగుపరిచామని రాష్ట్రజలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు.సోమవారం మండల పరిధిలోని రెంటపాళ్ల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ రెంటపాళ్ల గ్రామంలో గత మూడేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించి ప్రభుత్వం నుంచి అందిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్ల సేవలను గురించి ఆరా తీశారు. సంతృప్తికర స్థాయిలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజలు స్పష్టంగా పేర్కొనడంతో అంబటి సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ వెల్ నెస్ కేంద్రాలు వంటి విప్లవాత్మకమైన ఆలోచనలతో రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శవంతంగా పనిచేస్తుందన్నారు యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఆలోచన, ఆచరణతో పేదలకు అండగా ఉంటున్నామన్నారు. గడపగడపలో వచ్చిన సమస్యలను సత్వరం పరిష్కరించాలని ప్రజాప్రతినిధులను, అధికారులను ఆయన ఆదేశించారు. ఈ మూడేళ్లలో కొరవడిన అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు .సిసి రోడ్లు కల్వర్టులు, సైడ్ డ్రైన్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు వంటి మౌలిక వసతులు కల్పనకు సచివాలయ నిధులు వెచ్చించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏకుల మనీషా, ఎంపిటిసి నక్కా పద్మ, మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తం రావు, సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ పెండెం బాబురావు, నాయకులు కొంద్రకుంట్ల వెంకటేశ్వర్లు, నాగమల్లేశ్వరరావు, నలబోతు శివన్నారాయణ, ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయ సిబ్బంది ,వాలంటీర్లు తదితరులు ఉన్నారు.

## చిన్నారి ప్రాణాదానం కోసం జోలుపట్టిన మాజీ జడ్పిటిసి బోసు బాబు. రూ 40వేలు



గోకవరం ప్రజా పాలన మార్చ్ 6:అభం శుభం తెలియన చిన్నారి ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కళ్ళు స్పందించి తమకు తోచిన సాయం అందజేయాలని మాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు కోరుతున్నారు. మండల కేంద్రమైన గోకవరం మేజర్ పంచాయతీ లో నా ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న షాపుల వద్ద పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు, యువకులు తో కలిసి జోలి పట్టారు. సుమారు రూ 40వేలు వసులైయిందన్నారు . ఇప్పటివరకు ఆ కుటుంబానికి దాతల నుండి సుమారు 9 లక్షల రూపాయల వరకు వెళ్లిందని బోసు బాబు తెలిపారు. దాచిన రూపాయి ధనవంతుడిని చేస్తుందని, దానం చేసిన రూపాయి ధర్మాత్ముడిగా మారుస్తుందని, దానం కాటి వరకే వాస్తుందని, ధర్మం దైవం చెంతకు తీసుకెళుందని బోసు బాబు అన్నారు. గోకవరం గ్రామానికి చెందిన పొట్నూరి సతీష్ దంపతుల (రెండున్నర సంవత్సరాలు) అక్షయ్ రామ్ కి అంతుచిక్కని రోగం వెంబడిస్తుందని, ఆ చిన్నారికి బోన్ మారో ట్రాన్సిషేషన్ చెయ్యాలని వైద్యులు తెలపడంతో ప్రస్తుతం ఆ చిన్నారిని కుటుంబ సభ్యులు తమిళనాడు చెన్నై పరిధిలో ఉన్న వేలూరు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తూన్నారు. బాబు కు సుమారు 30 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో ప్రస్తుతం ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. రేక్క ఆడితే గాని డొక్కా ఆడని ఆ నిరుపేద కుటుంబం బాబు కు వైద్యం చేయించే ఆర్థిక స్థోమత లేక బాబు ప్రాణం కాపాడేందుకు దాతలు ఎవరైన వస్తారని ఎదురుచూస్తున్నారు. పార్టీ లకు అతీతంగా ప్రతి ఒక్కరూ స్పందిచడం, అధికారులు, ప్రజా ప్రతినిధులు కూడా బాబు విషయంలో స్పందిచడం మనుషులలో మానవత్వం మేల్కొనే ఉండనేందుకు నిదర్శనమని బోసు బాబు అన్నారు. బోసు బాబు వెంట శివ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎస్ ఎస్ ఆలిషా తదితరులు పాల్గొన్నారు.

## 8 లక్షల విలువైన 5.3 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత డ్రైవర్ అరెస్ట్, సూత్రదారి గంగరాజు పై కేసు నమోదు



మండపేట: ప్రజా పాలన ప్రతినిధి:మండలంలోని జొన్నాడలో విజిలెన్స్ శాఖ సోమవారం నిర్వహించిన దాడుల్లో 121 బస్తాల్లో తరలిస్తున్న సుమారు రూ.8.12 లక్షల విలువైన 5.30 టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేసింది. మండపేట ఎంఎస్ఓ సుబ్బరాజు కథనం ప్రకారం మండలంలోని నర్శిపూడికి చెందిన బియ్యం వ్యాపారి పసలపూడి గంగరాజు ఆదేశాలు మేరకు గ్రామానికి చెందిన డ్రైవర్ రాజోలు మండలంలోని మునికిపల్లి వెళ్లి అక్కడ కొబ్బరి తోటలో నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని లోడు చేసుకుని బయలు దేరాడు. అయితే ఆ బియ్యాన్ని ఎక్కడ దిగుమతి చేయాలో డ్రైవర్ కు వ్యాపారి గంగరాజు మాత్రం చెప్పలేదు. జొన్నాడ చేరుకున్న తరువాత ఫోన్ చేస్తే దిగుమతి చేసే ప్రాంతం చెబుతానని మాత్రమే తెలిపాడు. దీంతో డ్రైవర్ స్థానిక బస్టాండ్ జంక్షన్ కు వచ్చి వాహనాన్ని ఆపి ఫోన్ చేస్తున్నాడు. ముందస్తుగా వచ్చిన సమాచారంతో జిల్లా విజిలెన్స్ ఎస్పీ ఆదేశాలు మేరకు ఆసమయంలో విజిలెన్స్ సిఐ టి.శ్రీనివాస్, తహసీల్దార్ ఐపి.శెట్టి ఆధ్వర్యంలో అధికారుల బృందం దాడి చేసి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుంది.

## ముస్లింల సామాజిక, ఆధ్యాత్మిక అవసరాలకు స్థలం కేటాయించండి: ముస్లిం పెద్దలు



పొన్నూరు మార్చి6( ప్రజాపాలన ప్రతినిధి) :పొన్నూరు మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిపల్లే గ్రామానికి చెందిన ముస్లిం పెద్దలు ప్రజలు పాల్గొని తమకు సామాజిక, ఆధ్యాత్మిక, విద్య ఇతర అవసరాల కోసం గ్రామంలో ప్రత్యేక స్థలం కేటాయించాలని అర్జీలో పేర్కొన్నారు. గతంలో తమకు స్థలం కేటాయించాలని అవసరమైన సమాచారాన్ని ఎమ్మెల్యే కిలారి రోశయ్యకు అందజేసినట్లు పేర్కొన్నారు. దశాబ్దాలుగా గ్రామంలో జీవనం సాగిస్తున్న తమకు ఎటువంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని తమకు స్థలాన్ని కేటాయించి ముస్లిం మైనార్టీ వర్గాలకు సహకరించాలని గ్రామస్తుల అర్జీలో పేర్కొన్నారు. తాసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తారని ఆయన హామీ ఇచ్చారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 07, మార్చి 2023

# కార్పొరేట్ చదువులకు విద్యా కుసుమాలు బలి

మన తెలుగు రాష్ట్రాల్లో కార్పొరేట్ కళాశాలల ధనదాహంతో వెలుగుచూస్తున్న ఈ తరహా ఘటనల్లో ఇవి మచ్చుతునక. . తమ పిల్లలు ఉన్నతంగా చదువుకోవాలన్న తల్లిదండ్రులకు చివరకు పిల్లలే లేకుండా పోతున్నారు. కార్పొరేట్ కళాశాలల్లో సెంట్రల్ జైళ్లను తలపించే విధంగా విద్యావ్యవస్థ ఉండడంతో మానసిక ఒత్తిడిని తట్టుకోలేక పోతున్నారు. విద్యార్థులు హాయిగా చదువుకోవాల్సిన సమయంలో తమ జీవితాలను అర్థాంతరంగా ఆర్పేసుకుంటున్నారు. అయినా విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కార్పొరేట్ కళాశాలలంటే మార్కులు, ర్యాంకులే కాదు ఆత్మహత్యలు. విద్యార్థుల మరణాలు కూడా వినిపిస్తాయి. తీవ్రమైన ఒత్తిడిని తట్టుకోలేక భవనాలపై నుంచి దూకి చనిపోయే విద్యార్థులు కొందరైతే... ఫ్యాన్లకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంటున్న విద్యార్థులు మరికొందరు. ఇరుకిరుకు గదుల్లో, చాలీ చాలని అన్నం పెడుతూ రోజుకు 12 గంటలు, 13 గంటలు చదివించేలా తయారైన కార్పొరేట్ కళాశాలల టైం టేబుల్ చూస్తే అమ్మో అనిపిస్తుంది. ఇటు వారి టైం టేబుల్‌కనుగుణంగా చదవలేక, అటు ఆ విషయాలను తల్లిదండ్రులకు చెప్పలేక చాలా మంది విద్యార్థులు వారిలో వారే కుమిలిపోతున్నారు. ఇప్పటికైనా ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకోకపోతే ఇంకా చాలామంది పిల్లలు తమ ప్రాణాలు కోల్పోయే అవకాశాలు ఉంటాయి. ఈ విద్యా సంవత్సరంలో దాదాపు 20 మందికి పైగా విద్యార్థులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఆత్మహత్యలు చేసుకున్నారు. వారిలో ఎక్కువ మంది ఇంటర్ విద్యార్థులే. కార్పొరేట్ విద్యాసంస్థలు పెడుతున్న చదువు ఒత్తిడి తట్టుకోలేకనే వారు ఆ తీవ్రమైన చర్యకు పాల్పడుతున్నారనేది కాదనలేని విషయం. తల్లిదండ్రుల ప్రేమను కాదని, తమ భవిష్యత్తును ఊహించుకోలేక చాలా మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చేశాయి. ఆ కళాశాలల్లో ఇంటర్ చదవాలంటే సంవత్సరానికి 2,20,000 రూపాయలు ఫీజుగా వసూలు చేస్తున్నారు. దీనికి తోడు బుక్స్, యూనిఫామ్, క్రీడలకు, ఇతర వాటికి వేలకు వేల రూపాయలు చెల్లించాల్సిందే. తల్లిదండ్రులు ఫీజులు కట్టడం ఆలస్యమైతే విద్యార్థులను గంటల కొద్దీ బయట నుంచోబెట్టడం, కొట్టడం, లాంటి చర్యలకూ పాల్పడుతున్నారు. ఇంత జరుగుతున్నా... విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం లాంటి చోట్ల మొత్తం కూడా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు దండిగా వచ్చాయి. వాటి మధ్య పోటీ కూడా పెరిగింది. ఆయా కళాశాలలకు ర్యాంకులు వస్తున్నాయనే ఉద్దేశంతో వాటినే తల్లిదండ్రులు ఎంచుకుని తమ పిల్లలను వాటిలో చేరుస్తున్నారు. పుస్తకాలు పట్టుకుని చదువుతూ ఉండడం, రోజూవారీ లేదా వారం వారీ పరీక్షలు రాయడం మాత్రమే వారి జీవితంగా మారిపోయింది. ఈ ఒత్తిడి వల్ల విద్యార్థులు కోల్పోతున్న మానసిక స్థయిర్యాన్ని విద్యాసంస్థలు పట్టించుకోవడం లేదు. అలా ఒత్తిడి గురవుతున్న వారికి కళాశాలలో మానసిక వైద్యులతో ఎప్పటికప్పుడు అవగాహన సదస్సు కార్యక్రమాలనూ నిర్వహించడం లేదు. ఆటలు, పాటలు, సరదాలు అన్నీ దూరం. ప్రధానంగా ఇంటర్ నుండి విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. విద్య అనేది భవిష్యత్తుకు కీలకం. లేలేత నూనూగు మీసాలతో పలు విషయాలపై అయోమయంలో పడే వయస్సు అది. దేని మీద కూడా స్పష్టత వచ్చే వయస్సు కాదు. పైగా బాహ్య ప్రపంచం అనేది లేకపోవడం, ఇతరులతో సామాజిక సంబంధాల్లోకి వచ్చే వెసులుబాటు లేకపోవడం చదువులో పోటీ పడలేని నిస్సహాయ స్థితికి విద్యార్థులు చేరుకుంటున్నారు. చదవడమో, చావడమో అనే అంతిమ స్థితికి వారిని విద్యాసంస్థలు నెట్టేయడం అసలు కారణం. వారికి నచ్చిన రంగంలో కాలుపెడితే ఆ రంగంలో పిల్లలు తమ ప్రతిభను ప్రదర్శించి, ఆ రంగంలో ఎదుగుతారనే భావన దాదాపుగా తొలగిపోవడంతో ఈ పరిస్థితి వస్తోంది. ఈ విద్యా సంస్థలలో కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీ జరుగుతున్నా.... సరైన నిబంధనలను పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోకపోవడం. జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్, ఐఐటి లాంటి పేర్లతో తల్లిదండ్రులని మభ్యపెట్టి వారి దగ్గర నుండి లక్షలాది రూపాయలు దండుకుంటున్నా...ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. ఘటన జరిగినప్పుడు మాత్రమే అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి వాటిపై ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు....ఈ కార్పొరేట్ కళాశాలల్లో జరిగిన ఘటనలపై అనేకమార్లు ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లినప్పటికీ కూడా ఈ విద్యాసంస్థల పట్ల ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం పరిస్థితి దారుణంగా తయారైంది. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే విద్యాసంస్థలపై అధికారులు కఠినమైన చర్యలు తీసుకున్నప్పుడే విద్యలో నాణ్యత పెరిగే అవకాశం ఉంది. గతంలో పదో తరగతి తర్వాత ప్రభుత్వ కాలేజీల్లో సీటు వస్తే అదష్టంగా భావించేవారు. ఎయిడెడ్, ప్రభుత్వ కళాశాలల్లో సీటు వస్తే గోల్డ్ మెడల్ సాధించినట్లు ఉండేది. ప్రభుత్వ పాఠశాలల్లోనూ, కాలేజీల్లోనూ చదివినవారు చాలా మంది ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్నారు. పెద్దగా డబ్బులు ఖర్చు కాకుండా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కళాశాలల్లో చదివినవారు సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకున్నవారు చాలా మందే ఉన్నారు. తమ పిల్లవాడు చదువులో రాణించలేకపోతున్నాడని భావించినప్పుడు తల్లిదండ్రులు వేరే రంగానికి పంపించేవారు. కానీ ఇప్పుడు అలా జరగడం లేదు. దీన్ని గుర్తించి, తమ పిల్లలను సమాజానికి ఉపయోగపడే విధంగా ..ఉన్నత విద్యావంతులుగా మలచాలనే బాధ్యత విద్యాసంస్థలదీ, తల్లిదండ్రులదీ. దీన్ని పాటించకపోతే విద్యావ్యవస్థ ప్రమాణాలు దారుణంగా దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుంది.

# ఈశాన్య ఫలితాలపై బిజెపి హైప్- నిజానిజాలు




త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ ఫలితాల తర్వాత ఈశాన్య రాష్ట్రాలలో బిజెపి విజయాలు చారిత్రాత్మకమైనట్టు మోతమోగుతున్నది. ఇందుకు ప్రధాని మోడీ వ్యక్తిగత ప్రభావం కారణమైనట్టు, ఆయన పథకాలతో అభివృద్ధి సంక్షేమం మెరుగయ్యాయని సంతోషించినందుకే ప్రజలు గెలిపించినట్టు పెద్ద ఎత్తున ప్రచారం సాగుతున్నది. ఉత్తరాదికే పరిమితమైన పార్టీగా చెప్పుకునే బిజెపి దేశం మూలమూలనా చొరబడిందని ఈ ఫలితాలతో తిరుగులేని విధంగా రుజువైందనే పల్లవి వినిపిస్తున్నది. త్రిపురలో వామపక్షాలు, అలాగే కాంగ్రెస్ పార్టీ దెబ్బతినడం కీలక పరిణామంగా చిత్రించబడుతున్నది. ఎన్నికల్లో జయాపజయాలను బట్టి ఈ విధమైన వాదనలు ప్రచారాలు సాగడంలో ఆశ్చర్యం లేదు గానీ పూర్తి వాస్తవమేమిటనేది కూడా అర్థం చేసుకోవడం అవసరం. ఈ ఫలితాలలో బిజెపికి అంత సీన్ కనిపించిందా? ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాలలోనూ వాటితోపాటు జరిగిన ఉప ఎన్నికలలోనూ బిజెపి సాధించిన ఫలితాలేమిటి, పరిమితులేమిటి? లోతుగా చూడాల్సి వుంది. అలా చూసినప్పుడు బిజెపి నేతలు అంతగా జబ్బలు చరుచుకోవలసిన అద్భుత ఫలితాలేమీ కాదని, అవైనా అనేక అక్రమాలు ధనబలం నిర్బంధంతో లభించినవేనని స్పష్టమవుతుంది. పైగా ఇవి చాలా చిన్న రాష్ట్రాలను వశపర్చుకోవడం కోసం ప్రపంచంలోనే పెద్దదిగా టముకు వేసుకునే పార్టీ పడరాని పాట్లు పడటం. ఫలితాలు రాగానే ప్లేటు మార్చడం కూడా కనిపిస్తుంది. ఈ చిన్న రాష్ట్రాలలో ఇతరులతో రకరకాల బేరసారాలు మత రాజకీయాలు నెరిపిన బిజెపి ఇదేదో దేశవ్యాపిత విజయంలా చెప్పుకుంటే మీడియా కూడా వంతపాడటం వింత గొల్పుతుంది. అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మణిపూర్, త్రిపురల్లో బిజెపి అధికారానికి రావడం, మేఘాలయ, మణిపూర్‌లలో మిత్రపక్షాల సాయంతో పాగా వేయడం గొప్ప పరిణామాలుగా చెప్పేవారు. గతంలోనూ కేంద్రంలోని కాంగ్రెస్ ఈ తరహా ఆధిక్యత నడిపించుకుందని మర్చిపోతుంటారు. ఈశాన్య రాష్ట్రాలు గానీ జమ్మూ కాశ్మీర్‌గాని కేంద్రంలో ప్రభుత్వాన్ని బలపరిస్తే తప్ప బతకలేని దురవస్థ ఇందుకు కారణమని దేశమంతటికీ తెలుసు. మోడీ హయాంలో పెద్ద పెద్ద రాష్ట్రాలకే నిధులు కేటాయించకుండా వివక్షతో దాడులతో లోబర్చుకుంటున్న నేపథ్యం ఈశాన్యానికి మరింత ఎక్కువగా వర్తిస్తుందని చెప్పనవసరం లేదు. పైగా అధికార అవకాశవాదంలోనూ వేర్పాటువాద పోకడలలోనూ అక్కడి పాలకపక్ష నాయకులు ఆరితేరారు గనక ఆ పని మరింత తేలికే. 35 ఏళ్లు వామపక్ష పాలనలో స్థిరత్వం కాపాడుకున్న త్రిపుర మినహా అన్నిచోట్లా ఇదే జరిగేది. దాన్నే మోడీ, హోంమంత్రి అమిత్‌షా వంటి వారు తమవైపునకు తిప్పుకోవడంలో గొప్ప తనమేమీ లేదు. వీటిలోని హెచ్చరికను గుర్తించడం అవసరమే అయినా అతిశయోక్తులను ఆమోదించనవసరం లేదు.

**త్రిపురలో జరిగిందేమిటి?**

ఇప్పుడు ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాల్లోనూ ఒక్క త్రిపురలో మాత్రమే బిజెపి తానుగా ఆధిక్యత సాధించింది. అందుకోసం ఎన్ని దౌర్జన్యాలూ నిర్బంధాలు జరిగాయో గతవారం చెప్పుకున్నాం. స్వేచ్ఛగా ఓటేయనిస్తే తప్పక గెలుస్తామని మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ చేసిన వ్యాఖ్య నేను గుర్తు చేశాను. అలా జరగడం లేదనీ దాడులతో పాటు అక్రమాలు ధనప్రలోభాలు పెరుగుతున్నాయని సిపిఎం నాయకులు అనేకసార్లు ఎన్నికల సంఘం దృష్టికి తెచ్చారు. కాని అవి ఆగింది లేదు. గిరిజన ప్రాంతాలలో ఎన్నికల ముందే పుట్టుకొచ్చిన త్రిప్రి మోతె పార్టీ ఓట్ల చీలికలోనూ సీట్ల చీలికలోనూ పెద్ద ప్రభావమే చూపింది. దాంతో కేంద్ర బిజెపి నాయకులు మంతనాలాడారు. ప్రత్యేక రాష్ట్రం ప్రత్యేక దేశం అంటున్నా వారి మంతనాలు ఆగలేదు. ఆ ఒక్కటి తప్ప అన్నిటికీ సిద్ధమని బాహాటంగానే సంకేతాలిచ్చారు. ఇంతకూ ఈ పార్టీ ఎవరిదంటే పిసిసి అధ్యక్షుడుగా వుండి నిష్క్రమించిన మాజీ యువరాజు ప్రద్యుమ్నది. అంటే ఆయన కాంగ్రెస్ ఓట్లలోనూ గండిపెట్టాడనేది స్పష్టమే. సీట్ల సర్దుబాటులోనూ చివరిదాకా సాగదీసిన కాంగ్రెస్ నాయకత్వం పాత్ర మరొకటి. ఇన్నిటి మధ్య సిపిఎం, వామపక్షాల నాయకులు ప్రాణాలకు వెరవక పోరాడారు. బిజెపి విచ్ఛిన్నశక్తుల దాడులను ఎదుర్కొన్నారు. ఫలితాలు వచ్చాక చూస్తే కాంగ్రెస్‌తో పరస్పర పోటీ నివారణ చేసుకున్నప్పటికీ వామపక్షాల ఓట్ల శాతం పెరగకపోగా గతసారి కన్నా పదిహేను శాతం వరకూ తగ్గినట్టు కనిపిస్తుంది. ఈ ఒడంబడిక పొరబాటనే వాదనలు మీడియాలో మొదలైనాయి. విధానపరమైన నిర్ణయం గనక ఇప్పుడు దానిపై తర్జనభర్జనల కన్నా సమగ్ర సమీక్ష కోసం ఎదురుచూడటం మంచిది. కానీ అసలు సమస్య మాత్రం మరోసారి వేర్పాటు వాద విచ్ఛిన్నకర పోకడలు పెంచే శక్తులకు ఊతమివ్వడం. గతంలో ఆస్సాంలో కాంగ్రెస్ ఇలాగే చేయడం గుర్తుండే వుంటుంది. ఇప్పుడు బిజెపి అదే పని చేస్తున్నది. ఇంతా చేసినా ఐపిఎఫ్‌టితో కలసి కూడా అది అత్తెసరు ఆధిక్యతనే తెచ్చుకోగలిగింది. బిజెపిని వ్యతిరేకించేది తానేనన్నట్టు గొప్పలు పోయే తృణమూల్ కాంగ్రెస్ కూడా అన్నిచోట్ల పోటీ పెట్టి ఓట్ల చీలికకు కారణమైంది. వీటన్నిటినీ ఉపయోగించుకున్న బిజెపి నేతలు ఇప్పుడు మాత్రం మహిళలు యువత తమకు బాగా ఓటేశారని చెప్పుకుంటున్నారు. ఏమైనా రాజకీయంగా బిజెపికి అంతర్గత కలహాల మధ్య వచ్చిన త్రిపుర విజయం కీలకమే అవుతుంది. ఇన్ని నిర్బంధాల మధ్య సిపిఎం, ఇతర వామపక్ష కార్యకర్తల కృషి అభినందనీయం. త్రిప్రి మోతె రానున్న రోజులలో ఎలాటి సమస్యలు, సవాళ్లు సృష్టించేది బిజెపి అవకాశవాదం ఏ పరిణామాలకు కారణమయ్యేది చూడాల్సిందే.

**మేఘాలయలో వెనకడుగు, నాగాలాండ్‌లో జూనియర్ పాత్ర**

ఈశాన్య విజయం అంటూ అతిగా చెప్పుకుంటున్న బిజెపి మిగిలిన రెండు రాష్ట్రాలు నాగాలాండ్, మేఘాలయలో స్వంతంగా సాధించిందేమీ లేదు. మేఘాలయలో కొర్నార్డ్ సంగ్మా నాయకత్వంలోని నాగాలాండ్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి) 26 స్థానాలతో పెద్ద పార్టీగా వచ్చింది. ఈ పార్టీతో కలసి మిశ్రమ కూటమిలో వుండిన బిజెపి ఎన్నికల ముందే వైదొలగింది. ఈశాన్యంలో అన్నిటికన్నా అవినీతికరమైన ప్రభుత్వం అది అని స్వయంగా హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. కాని ఇప్పుడు రెండుస్థానాలు గెలిచిన బిజెపి ఆ పార్టీతోనే చేతులు కలిపి ప్రభుత్వ ఏర్పాటుకు సహకరిస్తున్నది. ఈ మేరకు సంగ్మా గవర్నర్‌ను కలిసి అవకాశం కోరాడు. అమిత్ షా సమక్షంలో ప్రమాణస్వీకారం చేయడానికి ముహూర్తం చూసుకుంటున్నారు. హిల్ పీపుల్స్ పార్టీకి చెందిన ఇద్దరు, మరో ఇద్దరు స్వతంత్రులు కూడా తమతో వున్నారని సంగ్మా చెబుతున్నా ఆ పార్టీలు మరోలా మాట్లాడుతున్నాయి. కేంద్రం వారిని దారికి తెచ్చినా ఆశ్చర్యం లేదు. 11 స్థానాలు తెచ్చుకున్న మాజీ పాలక కూటమి భాగస్వామి యుడిపి, రెండు తెచ్చుకున్న విపిపి పార్టీ కూడా బేరసారాలు సాగిస్తున్నాయి. ఇక నాగాలాండ్‌లో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన నెయిఫియు రియో నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నది. నేషనలిస్టు డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (ఎన్‌డిపిపి) నాయకుడైన రియో కు 12 మంది బిజెపి సభ్యుల మద్దతు వున్నది. ఇక్కడ కూడా బిజెపి జూనియర్ భాగస్వామిగానే వుంది. కనుక బిజెపి ఈ రెండుచోట్ల గెలిచేసినట్టు చెప్పుకోవడం హాస్యాస్పదమే. పైగా అది మోడీ ప్రతిష్ట, బిజెపి విధానాల విజయంగా చెప్పడం మరీ విడ్డూరం. ఈ సర్కార్లు స్థిరంగా వుండటం కూడా కష్టమే. అయితే ముందే చెప్పుకున్నట్టు కేంద్రం మీద పరాధీనత వల్ల వారు అనివార్యంగా లోబడిపోతుంటారు. అందులో నిలబడిన వారిని బిజెపి తన వైపునకు తిప్పుకుంటుంది. ఈ ప్రక్రియకు ఆధ్వర్యం వహించే అస్సాం ముఖ్యమంత్రి హేమంత బిస్వాస్ శర్మను కొందరు మరో మోడీగా వర్ణిస్తుంటారు కూడా.

**మరో విడత తర్వాతే**

హిందుత్వమే తమ సిద్ధాంతమని రెచ్చగొట్టే బిజెపి ఈశాన్య భారతంలో అధికంగా వున్న క్రైస్తవ ఓటర్ల కోసం మరెవరికంటే అధికంగా బుజ్జగింపు విధానాలు అనుసరిస్తుంది. వారి మతపరమైన కోర్కెలకు పెద్దపీట వేస్తూ గిరిజనాభివృద్ధిని ఉపేక్షిస్తుంది. ఉత్తరాదిని గోరక్షణ గురించి గగ్గోలు పెట్టి అనేకమంది ప్రాణాలు పోవడానికి కారణమైన సంఘ పరివార్ ఈశాన్యంలో మాటమారుస్తుంది. గొడ్డుమాంసం తినడం అక్కడ సర్వసాధారణం గనక ఆవును పక్కన పెట్టేస్తుంది ! జెరూసలేము యాత్రలకు సహాయం వాగ్దానం చేస్తుంది. ఇవన్నీ మతసహనంతో చేస్తే ఫరవాలేదు గాని ఓట్లకోసమే కావడం విపరీతం. అస్సాంలో అత్యుత్సాహంతో హిందుత్వ పాఠాలు చెప్పే ముఖ్యమంత్రి శర్మ తక్కిన ఇతర చోట్ల మొత్తం మార్చేసి అదే తన చాణక్యమంటారు. ఇవన్నీ అవకాశవాద రాజకీయ విన్యాసాలే. ఉత్తరాదిలోనే పూర్తిగా గెలవలేని బిజెపి దక్షిణాన పాగా వేసేందుకు నిరంతరం విఫలయత్నాలు చేస్తున్నది. తూర్పు పశ్చిమల్లో కూడా దానికి ప్రత్యర్థి రాజకీయ శక్తులున్నాయి. ఒరిస్సా, బెంగాల్ వంటి చోట్ల గెలవలేకపోతున్నది. దక్షిణాన సరేసరి. కర్ణాటక కూడా చేజారిపోతుందని ఢిల్లీ నేతలు భావిస్తున్నారు. ఇప్పుడు జరిగిన ఉప ఎన్నికలలో కూడా కాంగ్రెస్ మూడు, బిజెపి,మిత్రులు మూడు తెచ్చుకున్నారు, బెంగాల్ అసెంబ్లీలో కాంగ్రెస్ చోటు సంపాదించింది. తమిళనాడులోని ఈరోడ్‌లోనూ మహారాష్ట్రలోనూ గెలిచింది. ఇవి మిత్రపక్షాల తోడువల్ల గెలిచినవే కావడం గమనార్హం. కాంగ్రెస్ ఇప్పటికీ బిజెపికి వ్యతిరేకంగా సరైన విధానం తీసుకోలేకపోవడం, తనే నాయకత్వం వహించాలన్నట్టు మాట్లాడుతుండడం కనిపిస్తుంది. ఇవన్నీ ఎలా వున్నా బిజెపి ఈశాన్య ప్రాంతంలో చిన్న చితక పార్టీలతో కలసి సాగించే కపట నాటకాన్ని దేశవ్యాపిత విస్తరణకు సాక్ష్యంగా చూపాలనుకోవడం కుదిరేది కాదు. ఈ ఏడాది కర్ణాటక, చత్తీస్‌ఘర్, మధ్యప్రదేశ్, మిజోరాం, రాజస్థాన్, తెలంగాణ, జమ్మూకాశ్మీర్ అసెంబ్లీల ఎన్నికల తర్వాత దేశ రాజకీయ ముఖచిత్రం మరింత స్పష్టమవుతుంది.

# గుండె చప్పుడు

నీ చుట్టూ గోడను కట్టి
నిన్ను ద్వారపాలకులై
కాపలా కాస్తారు కొందరు
నువ్వు అప్పుడు ఇక ఒక సమాధివి !

నువ్వు వద్దన్నా వినక
నిన్ను పల్లకీలో కూర్చోబెట్టి
బోయీలై మోస్తారు కొందరు
అప్పుడు నువ్వు ఒక ఉత్సవ విగ్రహానివి!

నీ కోసం అద్దాలను పేర్చి
తాము నీ అద్దాలమని
చూసుకూంటూ నడవమంటారు కొందరు
నువ్వప్పుడు ప్రతిబింబించలేని ఒక అద్దానివి!
నీకోసం పందిరి సిద్ధం చేసి
నువ్వొక పాకే మొక్కవని చెప్పి
భూమిలోకి పాతుకుపోమని చెబుతారు కొందరు
అప్పుడు నువ్విక ఒక చిగురించలేని అవస్థవి!

ఎవరెవరో నిన్ను తమ రూపాలను చేస్తారు
చేసామనుకుని ప్రాణం పోయడం విడమరుస్తారు
లేదా నీలో ఉన్న ప్రాణాన్ని విస్మరిస్తారు
నువ్వు, చెబుతావు కదా :
పంజరాన్ని వదిలే చూపుతో, నవ్వుతో
నీ స్వేచ్ఛైక పలుకులతో,
నువ్వొక మనసు ఉన్న
సొంత బుద్ధి ఉన్న
స్వతహాగా చిగురించే
లేతాకులా కాంతులీనే
తళతళా అద్దంలా మెరిసే
ప్రాణంతో చలించే శరీరానివనీ...
పార్థివ దేహాన్నీ,
పువ్వులతో చుట్టి ఉన్న
సమాధినీ కాదనీ!
... అంతా ఒక గుండె చప్పుడును చేసి...

**– అనూరాధ బండి**

# గొంతు సలపరం

ఇక్కడ పక్షులకు
ప్రజాస్వామ్య జీవులకు
కొన్ని షరతుల సీసం చెవిలో
పోయజుస్తున్నరు
ఆచార, సంస్కార, భక్తిపడగ నీడలో
అభద్రంగా బతికితే బస్..
హేతువు హేతువుగా చూడని
అహేతుక సమాజం కసాయి
రంగుపులుముకొని
ప్రశ్నించే వర్షాన్ని
అజ్ఞాన గొడుగుతో ఆపచుస్తుండ్రు
హేతువనే జడివానకు
యదార్థ ప్రళయానికి
ఏ గొడుగూ నిలవదు !
భక్తి ఇంజెక్షన్ ఇంజక్ట్ చేసి
శాస్త్రాన్ని విశ్వాసాలతో కల్పుతున్న
టెంకాయ సమర్పణ క్షిపణి
ముందు మోకరిల్లిన శాస్త్రం ...
చదివిన సదువు పొందిన
అభినందన పత్రాలు
గోడమీది క్యాలెండర్లే..!

అందని అమూర్త భావానికి ఉన్న
విలువ
రక్తమాంసాలతో
దేశ ఉత్పత్తిని ఉచ్ఛస్థితికి
శ్రమ మూటను విప్పి ఆకలి తీర్చి
హేతువును పంటలా పండిస్తే,
ఆలోచన ఎరువు వేస్తే,
దేశద్రోహుల జాబితా సిద్ధం..
అడ్డగించే విషపు ఆలోచన జీవికి
క్షణాలలో విడుదల పవనాలు
మిన్నకున్న బుద్ధిజీవి మౌనం
దేనికి సంకేతం?
మనిషిలోని మానవత్వం తట్టి లేపే
ఏ చెట్టునైనా
ఛాందస గొడ్డలితో
తెగనరుకుతున్నరు

**– నాగరాజు మద్దెల**

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తికి ఆకర్షితులై పోతిన మహేష్ సమక్షంలో జనసేనలో భారీ చేరికలు



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: జనసేన పార్టీ నగర అధ్యక్షుడు పోతిన మహేష్ రాష్ట్ర ప్రజల కోసం అధికార ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు తెలిపే విధంగా నిరంతరం ప్రజలకు న్యాయం చేకూరి ఎందుకు పోరాటాలు చేస్తూ జనసేన పార్టీని అభివృద్ధి వరుస్తున్న ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికార పార్టీ ప్రభుత్వానికి తెలిపి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న జనసేన పార్టీలో ఉన్న నిజం కార్యకర్తలకు నేనున్నానని భరోసాను కలిగిస్తున్న సమర్థమైన నాయకుడు పోతిన వెంకట్ మహేష్ సమక్షంలో విజయవాడ వన్ టౌన్ పశ్చిమ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ నగర్ మేయర్ రాయన భాగ్యలక్ష్మి 46వ డివిజన్లో సాయిరాం సెంటర్ నాగమ్మ సత్రం వద్ద బెవర. లోకేష్ తో పెద్ద ఎత్తున యువత మరియు స్థానిక పెద్దలు గోపిశెట్టి.వెంకన్నలు పవన్ కళ్యాణ్ ఆశయ పోరాట స్ఫూర్తిగా ఆకర్షితులై రాష్ట్ర అధికార ప్రతినిధి పోతన వెంకట మహేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరికలు వీరికి జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చినారు. వీరికి తొందర్లోనే పార్టీలో పదవుల కేటాయించి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినారు.. అంగరంగ వైభవంగా కలరా ఆసుపత్రి సెంటర్ వద్ద నుంచి తీన్మార్ తో భారీ ర్యాలీ నిర్వహించినారు, వేదిక వద్దకు చేరుకున్న మహేష్ కు లోకేష్ మరియు మిత్ర బృందం భారీ గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన పార్టీ డివిజన్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాతల ఉదారత్వమే వృద్ధాశ్రమాలకు ఊపిరి

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: దాతలు ఉదారత్వమే వృద్ధాశ్రమాలకి ఊపిరని భవానీ పురం విద్యాధరపురం డిపో వర్క్ షాప్ రోడ్లు వద్దగల శ్రీ వెంకట సాయిశ్రీ వృద్ధాశ్రమ సేవా సంఘం నిర్వాహకులు వి.నాగరాజీ అన్నారు. తమ ఆశ్రమంలోని వృద్ధులకు ఎందరో దాతలు పెద్దమనస్సులుతో తోచిన వారు తోచినట్టుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం సివిఆర్ ప్లై ఓవర్ బ్రిడ్జి దిగువున సి ఎన్ జి బంకు వైపు శివశక్తి నగర్ లోని అస్త్ర అపార్ట్మెంట్ నివాసి వేముల సుబ్బారావు తన పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలోని 25 మందికి దుప్పట్లు,యాపిల్ పండ్లు ఆయన చేతులు మీదుగా అందించారు. ఈ సందర్భంగా నాగ రాజీ మాట్లాడారు. సుబ్బారావు దాతృత్వాన్ని కొనియాడారు. దుప్పట్లు పంచిన సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఏడాది తన పుట్టినరోజు ,పెళ్లిరోజులు సందర్భంగా ఇలా వృద్ధులకు తనకు తోచినట్టుగా తన వంతు సాయం చేస్తున్నట్టు తెలిపారు.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటన వివరాలను మా వెబ్సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.
ఇ-ఆక్షన్ నోటీసు నెం బిజెడ్ఎ-15-2022-23, తేది: 03.03.2023 PUB/0228
భారత రాష్ట్రపతి తరపున మరియు తరపున, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, పద్దెనిమిది సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న భారతీయులను మరియు కంపెనీలు/సంస్థలు IREPS యొక్క 'E- వేలం లీజింగ్' మాడ్యూల్ ద్వారా E-వేలం కోసం ఆహ్వానిస్తున్నారు: డివిజన్పై పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టుల కోసం www.ireps.gov.in.
ఇ-వేలం షెడ్యూల్ ఇక్కడ వివరంగా ఉంది. వేలంలో అందించే ఆస్తుల వివరాలను IREPS వెబ్సైట్లో చూడవచ్చు.
కాంట్రాక్ట్ రకం: 10 పే & యూజ్ టాయిలెట్స్ కాంట్రాక్ట్ల సంఖ్య వేలంలో అందించబడింది: NDD,YLM,BVRM,TEL,NS, GDV, SKM,CCT,TDD,OGL వేలం షెడ్యూల్ తేదీ మరియు ప్రారంభ సమయం: 16-03-2023 & 11:00 AM
కాంట్రాక్ట్ రకం: 8 పార్కింగ్ స్టాండ్ల కాంట్రాక్ట్ల సంఖ్య. వేలంలో అందించబడిన స్థలాలు: SLO-G2W,KVR-G2W,APT- G2W,TGU-G2W,AL-G2W,BZA- G2W(WEST), TUNI-G2W&G4W, NDD-G2W &P2W&G4W వేలం షెడ్యూల్ తేదీ మరియు ప్రారంభ సమయం: 17-03-2023 &11:00 AM
కాంట్రాక్ట్ రకం: 3 మసాజ్ కుర్చీల ఒప్పందం వేలంలో అందించబడిన లాట్ల సంఖ్య: OGL,RJY,BVRT వేలం షెడ్యూల్ తేదీ మరియు ప్రారంభ సమయం: 20-03-2023 %&13:00 PM
కాంట్రాక్ట్ రకం: 6 రైలు ఇంటీరియర్ మరియు ఎక్స్టీరియర్ అడ్వర్టైజింగ్ కాంట్రాక్ట్లు వేలంలో అందించబడిన లాట్ల సంఖ్య: 17225/26 ( BZA - UBL- BZA),12714/13(BZA-SC-BZA),17210/ 09/17235/36(CCT-SBC-CCT,SBC-NCJ-SBC), 17255/56/12787/ 88/ 17231/32(NS-LPI-NS,NS-NSL- NS,NS-NSL-NS).17219/20(MTM- VSKP-MTM),17211/ 12(MTM-YPR- MTM). వేలం షెడ్యూల్ తేదీ మరియు ప్రారంభ సమయం: 20-03-2023 &15:00 PM
1. ఇ-వేలంలో పాల్గొనడానికి డిజిటల్ సంతకాన్ని పొందడం బిడ్డర్ యొక్క బాధ్యత.
2. బిడ్డర్ SBIలో కరెంట్ ఖాతాను కలిగి ఉండాలి మరియు అది IREPSలోని E-వేలం లీజింగ్ మాడ్యూల్తో లింక్ చేయబడాలి.
3. ఇ-వేలంలో పాల్గొనడానికి వన్ టైమ్ ఆన్లైన్ స్వీయ రిజిస్ట్రేషన్ తప్పనిసరి, తద్వారా భారతీయ రైల్వేలోని ఏ డివిజన్లోనైనా పాల్గొనడానికి భౌగోళిక పరిమితులు లేవు.
4. IREPS అప్లికేషన్ (www.ireps.gov.in)లోని E-వేలం లీజింగ్ మాడ్యూల్లో పైన పేర్కొన్న E-వేలం తేదీల సమయ స్లాట్లు అందుబాటులో ఉన్నాయి. దయచేసి గమనించండి మరియు తదనుగుణంగా వేలంలో పాల్గొనండి.
ఇ-వేలం సమయంలో IREPS పోర్టల్లో ఏర్పడే ఏదైనా అడ్డంకికి రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. E-వేలం విధానాన్ని అర్థం చేసుకోవడానికి మరియు పాల్గొనడానికి IREPS అప్లికేషన్ (www.ireps.gov.in) యొక్క హోమ్పేజీ యొక్క ఎడమ నావిగేషన్ బార్లో లెర్నింగ్ సెంటర్ లింక్ అందుబాటులో ఉన్నప్పటికీ, వినియోగదారు మాన్యువల్ ద్వారా వెళ్లాలని బిడ్డర్లు సలహా ఇస్తారు.
సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ.
A 0333
తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరుడాక్యుమెంట్ల డౌన్లోడింగ్ కోసం వెబ్సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.


## లయన్స్ మల్టీ సర్వీస్ సెంటర్ కూల్చివేతను నిలుపుదల చేయాలి - లయన్స్ సభ్యులు

గుడివాడ : ఎంతో కలంగా ప్రజలకు లయన్స్ క్లబ్ అధ్వర్యంలో ఉచితంగా నేత్ర, దంత చికిత్సలు అందిస్తున్న లయన్స్ మల్టీ సర్వీస్ సెంటర్ను నేడు ప్రభత్వం రోడ్డుకు అండగా ఉందని కూల్చివేయలనుకోవడం దారుణమాని లయన్స్క్లబ్ సభ్యులు అవేదన వ్యక్తం చేస్తు అర్డివో కార్యాలయం వద్ద అందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం స్థానిక అర్డివో కార్యాలయం వద్ద లయన్స్ సభ్యులు నిరసన వ్యక్తం చేసి అర్డివోకు విన్నత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు సుబ్రహ్మణేశ్వరరావు, సోమూరి వెంకట్రావ్ తదితరలు మాట్లాడుతూ బొమ్ములూరులోని లయన్స్ మల్టీ సర్విస్ సెంటర్ కూల్చివేతకు అధికారుల నోటీసులు ఇవ్వడం బాదకరమన్నారు. సర్విస్ సెంటర్లో 17ఏళ్లుగా ఉచితంగా నేత్ర,దంత చికిత్సలు అందిస్తూంటే కూల్చి వేయలనుకోవటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కోదండరామాలయం 14 వ వార్షికోత్సవంలో పాల్గొన్న టిడిపి నాయకుడు బొమ్మసాని

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: మైలవరం నియోజకవర్గం, కొండపల్లి మున్సిపాలిటీ స్థానిక కుమ్మరి వీధిలో కోదండరామాలయం 14 వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయం నందు ఏర్పాటుచేసిన కళ్యాణోత్సవం ప్రత్యేక పూజలు మరియు, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న తెలుగుదేశంపార్టీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మసానిసుబ్బారావు ,మరియు పార్టీ ప్రముఖులు...

## 87 ఎకరాల ఆయకట్టు రాజు చెరువు కు...

# పర్మిషన్ గోరంత.. తవ్వేది చెరువంత ?



గోకవరం ప్రజాపాలన మార్చి 6: గోకవరం మండల కేంద్రంలోని పెద్ద కాలువకు ఆనుకుని ఉన్న 87 ఎకరాల ఆయకట్టు కలిగిన రాజు చెరువుకు అధికార పార్టీ నాయకుల అండదండలతో గోరంత పర్మిషన్ తెచ్చుకుని చెరువు లో రెండు జెసిపిలు, టెన్ టైర్ లారీలతో మట్టిని తరలించేందుకు బడా నేతలు శ్రీకారం చుట్టడంతో విషయం తెలుసుకున్న ఆయకట్టు రైతులు స్థానిక ట్రాక్టర్స్ యూనియన్ నాయకులు తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులతో కలిసి మట్టిని తరలించేందుకు సిద్ధంగా ఉన్న లారీలను అడ్డుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పాఠంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ నాయకులకు ఎక్కడ చెరువుంది మట్టి, గ్రావెల్ , ఇసుక ఎక్కడ ఉంది తెలుసుకోవడం వాటిని దోచుకోవడం తప్ప ప్రజా సంక్షేమమే పట్టించుకోరని అందుకు రాజు చెరువు నిదర్శనం అన్నారు. చెరువుకు ఆయకట్టు రైతుల కమిటీ వేసి చెరువు అభివృద్ధికి చెందిన గ్రాంట్ ఆ రైతు కమిటీలకు అప్పగిస్తే తమ పంటలకు కావలసిన నీరు నిలవ ఉండే విధంగా ఆ చెరువును అభివృద్ధి చేసుకుంటారన్నారు. స్థానిక ట్రాక్టర్స్ యాజమాన్యం వారికి పని కల్పించే అవకాశం ఉంటుందన్నారు. అందుకు విరుద్ధంగా వైఎస్ఆర్సిపి నేతలు తమ జేబులు నింపుకోవాలనే స్వార్థంతో చెరువులోని మట్టిని జెసిపిలతో టెన్ టైలర్ లారీలలో మట్టిని నింపి ప్రైవేటు వ్యక్తులు వేసుకునే లేఔట్లకు ఇటుక బట్టీలకు దూర ప్రాంతాలకు తరలించేందుకుపోతున్నారన్నారు. పంచ భూతాల్ని అమాంతంగా మింగేయాలన్న బడా పెట్టుబడిదారులు, నయా కార్పొరేటు దారుల విచ్చలవిడి స్వార్థ పూరిత విధానాల మూలంగానే కరోనా, మిడుతలు, భూకంపాలు, తుఫానులు లాంటి విపత్కర(విపరీత) పరిణామాలు సంభవించడం జరుగుతుందన్నారు. కరోనా విపత్తు నుండైనా స్వార్థం వీడి ప్రకృతితో మమేకమై జీవనాన్ని సాగిద్దామని గుణపాఠం నేర్చుకోవాలని దోచుకుని దాచుకునే నేతలకు పాఠంశెట్టి సూర్యచంద్ర హితవు పలికారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ మాట్లాడుతూ రాజు చెరువు పై వైసీపీ నేతల కన్ను పడిందన్నారు. చెరువు మట్టిని దోచేయాలని చూస్తే చూసన్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్స్ యూనియన్ నాయకులు, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం విజయవంతం చేయాలి




జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8వ తేదీన కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో జరిగే మహిళా దినోత్సవ భారీ ర్యాలీని విజయవంతం చేయాలని అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో జగ్గంపేటలో ర్యాలీ నిర్వహించారు. సంఘం జిల్లా మహిళా కార్యదర్శులు కాకా రత్నకుమారి, వల్లూరి నాగమణి ఆధ్వర్యంలో సోమవారం జగ్గంపేట మెయిన్ రోడ్డు, వీధుల గుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ ఎంఎల్లే లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏగుపాటి అర్జునరావు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి, అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు జక్కంపూడి రాజు ( ఏ ఐ ఏ ఆర్ ఎల్ ఏ )మాట్లాడుతూ, ఈశాన్య రాష్ట్రాల ఎన్నికలు జరిగి ఫలితాలు రాగానే మోడీ సర్కార్ ఇంటికి వాడే వంట గ్యాస్ ధరను, ఒక సిలెండర్ పై 50 రూపాయలు పెంచిందని, గతలో ఉత్తర ప్రదేశ్ ఎన్నికలు జరిగి ఫిలతాలు రాగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచేసిందని అన్నారు. తాము ప్రతిపక్షంలో వుండగా వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు ఏమాత్రం పెరిగినా ఆ నాడు రోడ్లు మీదకు వచ్చి నిరశనలు తెల్పిన వారు నేడు కేంద్ర మంత్రులైనారని ఆయన గుర్తు చేసారు.బహిరంగ మార్కట్ లో 25 కేజీల బియ్యం మూట 1200 రూపాయలు వుందని, ఒక గ్యాస్ సిలిండర్ రేటు దానితో సమానంగా 1200 అయ్యిందని అదే సమయంలో ఉపాధి అవకాసాలు తగ్గిపోయి , నిజ వేతనాలు పడిపోతున్నాయని సాధారణ ప్రజలు ఎలా బ్రతకాలని ప్రశ్నంచారు. ఆంధ్రప్రదేశ్ లో మూడు ప్రధాన రాజకీయ పార్టిలైన వైయస్సార్సీపి, తెలుగు దేశం, జన సేన తమ రాజకీయ అవకాశవాదంతో సాధారణ ప్రజల నడ్డి విరుస్తున్న %దీజీ% కేంద్ర సర్కార్ విధానాలను ప్రశ్నంచడం లేదని అన్నారు.కాకర రత్నకుమారి మరియు వల్లూరి నాగమణి అఖిల భారత ప్రగతి శీల మాహిళ సంఘం జిల్లా కార్యదర్శి మాట్లడుతూ, గృహ అవసారాల ఎల్పిజి ధరను 50 రూపాయాలు పెంచేతే, వాణిజ్య అవసరాలకు వాడే సిలిండర్ ధరను ఏకంగా 350 రూపాయలకు పెంచేసారని, దీనితో మనం దుకాణాలలో తాగే టీ, కాఫీల నుండి తినుబండారాల ధరలు పెరిగిపోతాయని అన్నారు. పట్టణాలు, నగరాలు, మహానగరాలో పనిచేసే దిన కూలీలు, కాంట్రాక్ట కార్మికులు, చిన్న వ్యాపారల వర్తకులు నష్టపోతారని అన్నారు. ఆదాని, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతూ, పేద, మధ్య తరగతి జీవులు మరింతగా పేదరికంలోకి నెడుతున్నారని అన్నారు. దేశంలో శ్రామిక, బడుగు వర్గాల జీవితాలను దెబ్బతీసే వంట గ్యాస్ ధర్నలను తగ్గించాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రొబ్బల సంకురమ్మ ,ఆబోతుల వేదవతి పలువురు మహిళలు పాల్గొన్నారు ..

## నాదెండ్ల మనోహర్ ని పూలమాలతో సత్కరించిన జగ్గంపేట జనసేన శ్రేణులు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి :రెండు రోజుల పర్యటనలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు విచ్చేసిన జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ ను రాజమహేంద్రవరం షెల్టాన్ హోటల్ నందు ప్రత్యేకంగా సమావేశమయ్యారు రాబోయే మార్చి 14న ఉమ్మడి కృష్ణా జిల్లా మచిలీపట్నంలో జరగబోయే 10వ పార్టీ ఆవిర్భావ సభకి జనసేన సైనికులు, వీరమహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్దఎత్తున తరలి వచ్చేలా మరియు గ్రామ, గ్రామాన అందరికీ తెలియపరిచేలా కృషిచేయమని సూచించారని, గత 23 రోజులుగా జరుగుతున్న క్రియాశీలక సభ్యత్వ నమోదు చేస్తున్న వాలంటీర్లని అభినందించారు, అలాగే నియోజకవర్గం నుండి 300, 200 సభ్యత్వాలు పైబడి నమోదు చేసిన వాలంటీర్లని ప్రత్యేకంగా అభినందించారని జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. అనంతరం కిర్లంపూడి మండల అధ్యక్షులు ఉలిసి అయిరాజు మరియు పాలిశెట్టి సతీష్, బీడీల రాజబాబు, గాది రాంబాబు, గ్రంది సుబ్రహమణ్యం, సోమరాజు, పితాని వీరబాబు, శ్రీరాం, మణి లతో కలిసి వారిని గజమాలతో సత్కరించారు. అలాగే పీఏసీ చైర్మన్ మనోహర్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రెండురోజుల పర్యటనలో జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ రాజమహేంద్రవరం పరిసరప్రాంతాలలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం, పార్టీచేరికలు, కార్యవర్గ సమావేశాలలో మరియు జనసేన పార్టీ చేపట్టిన పలు కార్యక్రమాలలో జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన మండపాక శ్రీరాం, మణి, రాజు, మహేష్ జనసేన నాయకులు, జనసేన సైనికులు వారితోపాటు పాల్గొన్నారు.

## న్యాయవాది పై దాడి



పొన్నూరు మార్చ్ ప్రజా పాలన ప్రతినిధి పొన్నూరు పట్టణానికి చెందిన పొన్నూరు బార్ అసోసియేషన్ న్యాయవాది షేక్ కరీముల్లా ఇంటిపై ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి అతని గాయపరిచారు. నేపథ్యంలో సోమవారం బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. దాడికి నిరసనగా న్యాయవాదులు సోమవారం కోర్టు విధులను బహిష్కరించి గుర్తుతెలియని దుండగులపై అర్బన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. న్యాయవాది కరిముల్లాకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని దుండగులను త్వరలో పట్టుకొని శిక్షించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనిగల అంకమ్మరావు డిమాండ్ చేశారు.

## తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి ఏర్పేడు మండలంలో పాఠశాలల తనిఖీ



శ్రీకాళహస్తి ప్రజా పాలన న్యూస్ :తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి అయినా డాక్టర్ వి శేఖర్ గారు ఈరోజు ఆకస్మికంగా ఏర్పేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాపా నాయుడుపేట. మండల ప్రజా పరిషత్ పాఠశాల వికృతి మాల, గుడిమల్లం పాఠశాల సందర్శించడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాపా నాయుడుపేటలో పదో తరగతి విద్యార్థులకు విలువైన సూచనలను ఇవ్వడం జరిగింది. అలాగే ఎనిమిదో తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. పాఠశాలలో అమలవుతున్న మనబడి నాడు నేడు పనులను పరిశీలించడం జరిగింది. ఎంపీపీసీ వికృతి మాల పాఠశాలలో 45 తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మరియు వర్క్ బుక్స్ ను పరిశీలించడం జరిగింది. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గుడిమల్లం పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు తీరును విద్యాశాఖ అధికారి పరిశీలించడం జరిగింది

## అనంత ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రచారంలో పొత్తూరి



నరసాపురం, మార్చి 6 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి గత పది రోజులుగా ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయాన్ని కోరుతూ అనంతపురం జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నారు.తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పొత్తూరి రామరాజు పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ శాసనమండలి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ చేస్తున్న విస్తృత ప్రచారంలో భాగంగా సోమవారం పుట్టపర్తి నియోజకవర్గంలోని వట్టిచెరువు మండలంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజుకు పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పార్టీ తనకు అప్పుచెప్పిన బాధ్యతను నెరవేరుస్తూ ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పర్యటిస్తూ పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ శాసనమండలి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

## అగ్నిప్రమాదంలో 20 ఎకరాల జీడి మామిడి తోటలు దగ్ధం



గోకవరం ప్రజాపాలన మార్చి 6 :ఊహించని విధంగా అగ్ని ప్రమాదం సంభవించి సుమారు 20 ఎకరాలు జీడి తోట కాలి పోవడంతో ఆ కుటుంబాలను ఆదుకోవలసిన జీడి మామిడి తోట అగ్ని ఆహుతి అయిపోయిందని బాధితులు వాపోతున్నారు. గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామం ఆదివారం జరిగిన అగ్నప్రమాదంలో గండి అవతల ఉన్న బొప్పరి వారి మెట్ట ప్రాంతాల్లో రంప ఎర్రం పాలెం కి చెందిన వ్యవసాయ కూలీలు గా ఉన్న వనుం సురుడు,అంగటి సాయి, అంచూరి అప్పారావు, కాకర వెంకన్న ,నకర బోయిన అప్పారావు, పోలుమాటి పౌలు లకు చెందిన వారు జీడి మామిడి తోలతో తమ జీవనోపాధి కొనసాగించుకుంటామని ఈ జీడి తోటలు కాలిపోవడంతో తీవ్రంగా నష్టపోవడం జరిగిందని వీలైనంత వరకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. అయితే ప్రభుత్వం పంట నష్టాలు ఎన్నో విధాలుగా చెల్లిస్తున్న దీర్ఘకాలిక పంటలైన జీడి మామిడి, మామిడి రైతులను ఆదుకోవడానికి కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఇలా అనుకోని సంఘటనలు జరిగిన సందర్భంలో వీటిపై జీవనోపాధి పొందుతున్న పలు కుటుంబాలను కూడా ఆదుకోవాలని గ్రామానికి చెందిన జాస్మిన్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ బత్తిన రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.

# స్పందన కార్యక్రమంలో స్థానిక జిల్లా సిపిఎం పార్టీ కలెక్టర్ హిమాన్సు శుక్లా కు ఫిర్యాదు



అమలాపురం మార్చి06 ప్రజాపాలన ప్రతినిధి.అన్నం పల్లి టోల్ ప్లాజా వద్ద వాహనాల నుండి పన్నులు వసూలు చేయడం తక్షణం ఆపాలి అంటూ.. జిల్లా కలెక్టర్ కి స్పందన లో సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. అంబేద్కర్ కోనసీమ జిల్లా సోమ వారం స్థానిక కలెక్టరేట్ నందు స్పందన హాల్లో స్పందన కార్యక్రమం నిర్వహించినారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో సుమారు 240 మంది అర్జీదారులు తమ తమ సమస్య లను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర ,డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబులకు అందజేశారు. సామాజిక భద్రతా పింఛన్లు రెవెన్యూ సమస్యలు ఆక్వా రంగా సమస్యలు, దివ్యాంగుల సమస్యలు ఆరోగ్య సమస్యలపై దరఖాస్తులు ఎక్కువగా అందాయి. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన గ్రీవెన్స్ పెండింగ్ ను తగ్గించేందుకు ప్రతివారం చివర్లో సమీక్షించడం జరుగుతుందని తొలుతగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు పి గన్నవరం తాసిల్దార్ కార్యాలయం అర్జీలపై శుక్రవారం పూర్తిస్థాయిలో సమీ క్షించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి సమస్యలపై వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత మండల స్థాయి అధికారులతో సమీక్షించి అర్జీదారులకు పరిష్కార మార్గాలు చూపారు. ప్రతి ఫిర్యాదు కు నకాలంలో పూర్తిస్థాయిలో విచారించి నిబంధనలకు లోబడి పూర్తిస్థాయిలో నాణ్యమైన పరిష్కా ర మార్గాలు సంతృప్తి స్థాయిలో చూపాలని ఆదేశించారు. అర్జీదా రుల సంతృప్తి ధ్యేయంగా స్పందన కార్యక్రమం నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా విచారించి గడువు దాటిన అర్జీలు మరియు ఒకసారి దరఖాస్తు చేయబడిన దరఖాస్తు రీఓపెన్ కు ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ద్రాక్షా రామం గ్రామానికి చెందిన దివ్యాంగులైన పెంటపాటి వందన ఆనంద్ కుమార్ లు తమకు కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆస్పత్రిలో మెరుగైన చికిత్సలు అందించాలని దివ్యాంగ పింఛన్ ఇరువురికి 5000 రూపాయలు చొప్పున ఇప్పించాలని జిల్లా కలెక్టర్ వారిని అభ్యర్థించగా మెరుగైన వైద్య సేవలకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పింఛన్ పెంపుదలకు చర్యలు గైకొనాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులను ఆదేశించారు. ప్రతి అర్జీ పరిష్కా రానికి సంబంధించి అన్ని ప్రక్రియలు అర్జీదారుడు సంతృప్తిని వ్యక్తం చేసే స్థాయిలో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఓ వెంకటేశ్వర్లు ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ రహదారులు భవనాల శాఖ ఎస్. ఈ లు కృష్ణా రెడ్డి చంటిబాబు, రాము, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే నాగేశ్వరరావు పశు సంవర్ధక శాఖ జె డి, డాక్టర్ ఏ జైపాల్ జిల్లా సహకార అధికారి రాధాకృష్ణారావు డ్వా మా పీడీ ఎస్ మధుసూదన్ జిలా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర ,సహాయ కార్మిక శాఖ కమిషనర్ నాగలక్ష్మి డీఈవో ఎం కమల కుమారి ఎల్డిఎం లక్ష్మీనారాయణ, జిల్లా సమాచార పౌర సంబంధాలు అధికారి కే లక్ష్మీనారాయణ, జల వనరుల శాఖ ఈ ఈ,డి వీ రాంగోపాల్ డిఆర్డిఏ పిడి వి శివశంకర్ ప్రసాద్ వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీల ఉద్యోగుల రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న కాండూరి శ్రీనివాసరావు



అయినవిల్లి మార్చి06 ప్రజాపాలన ప్రతినిధి: అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్న కాండూరి శ్రీనివాసరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి హోదా లో పాల్గొని వివిధ సోమవారం సమస్యలపై మాట్లాడారు. ఈరోజు గుంటూరు జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో నిర్వహించిన ఏపీ పంచాయతీ రాజ్ మినిస్ట్రీల ఉద్యోగుల రాష్ట్ర సర్వసభ్య సమావేశము ఈ సమావేశమునకు రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు అధ్యక్షత వహించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కాండూరి శ్రీనివాసరావు మోహన్ రావు అదే విధముగా వివిధ జిల్లాలకు సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల నుండి ఎంపీడీవోలుగా పదోన్నతులు త్వరిత సరిత వచ్చుటకు మరియు రికార్డ్ అసిస్టెంట్ ల్యాబ్ లైబ్రరీ అసిస్టెంట్ లకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించుటకు చర్యలు తీసుకొనుటకు కార్యవర్గ సమావేశంలో విస్తృతంగా చర్చించి తీర్మానించారు.

## కీసర సెంటర్ నందు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి మహాప్రభో..

కంచికచర్ల మార్చి 6 ప్రజాపాలన ప్రతినిధి.కీసర సెం టర్ నందు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోండి మహాప్రభువు అంటూ ప్రజలు ఆవేదన వ్య క్తం చేస్తున్న వైనం కంచికచర్ల మండలం కీసర గ్రామం లో హైదరాబాద్ విజయవాడ పెండ్యాల గండేపల్లి నా లుగు రోడ్ల సెంటర్ వద్ద వాహనాలు తరచూ ప్రమాదా లకు గురి కావడంతో గ్రామ ప్రజలు బెబ్బిలెత్తిపోతు న్నారు గత రెండు రోజులుగా తరచూ అదే ప్రదేశంలో వాహనదారులు ప్రమాదాలకు గురకడంతో ప్రజలు సెంటర్ వద్ద రోడ్డు దాట్టటానికి భయాందోళన చెందు తున్నారు హైదరాబాద్ విశాఖపట్నం జాతీయ రహ దారిపై వాహనాలు వందల సంఖ్యలో అతి వేగంగా రాకపోకలు జరుగుతున్నాయి ఈ క్రమంలో జాతీయ రహదారిపై ఇరువైపులా ఉన్న దుకాణాలు వద్ద వా హనాలు నిలుపుదల చేయడంతో రోడ్డు వెడల్పు తగ్గి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని కనీసం ఏ అధికారి కూడా కన్నెత్తి చూడడం లేదని ప్రజలు అం టున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణ స్పందించి ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేప ట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## డొక్కా మాణిక్య వరప్రసాద్ 61వ పుట్టినరోజు వేడుకలు



గుంటూరు మార్చి 6 ప్రజా పాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు, మాజీ మంత్రి గుంటూరు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ 61వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. గుంటూరులోని కృష్ణనగర్ లోని , జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, అభిమానులు ,కార్యకర్తలు, శ్రేయోభిలాషులు అధికారులతో జన్మదిన వేడుకలు ఘనంగా చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా వైయస్సార్ పార్టీ నాయకులు అభిమానులు పుష్పగుచ్ఛాలు ల తో , పూలదండలతో , శాలువాలు కప్పి, ఘనంగా సత్కరించారు. పార్టీ కార్యకర్తలతో తెచ్చిన భారీ కేకును కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాల గిరిధర్ రావు, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే ముస్తఫా తనయురాలు ,తాడికొండ నియోజకవర్గం నాయకులు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. అనంతరం భోజనం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీ వర్గాల అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేయాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మార్చి 6 (ప్రజాపాలన ప్రతినిధి): షెడ్యూల్ కులాలు ఉప ప్రణాళిక (ఎస్సీ) షెడ్యూ షెడ్యూల్ తెగల ఉపప్రణాళిక చట్టం 2013 లో తీసుకురావటం జరిగిందని ఈ చట్ట ప్రకారం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ సెక్షన్ 22 క్లాస్ (1 )ప్రకారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కమిటీ ఏర్పాటు చేసి, ప్రతి రెండు నెలలకు ఒకసారి వివిధ శాఖ అధికారులతో సమీక్ష చేయాలని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ జిల్లా కమిటీ సభ్యులు గోదా జాన్ పాల్ ,మల్లెల అశోక్, మల్లెల చిన్నప్ప, అడపా మోహన్ అన్నారు. జైభీమ్ భారత్ పార్టీ నరసరావుపేట ఇంచార్జి గోదా జాన్ పాల్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక నిధులను గ్రామస్థాయిలో ఎస్సీ ఎస్టీ కుటుంబం వ్యక్తి సమూహాల అభివృద్ధి కోసం వాళ్ళ ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు కృషి చేయాలని జాన్ పాల్ అన్నారు .మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు జిల్లా స్థాయిలో 40 యొక్క శాఖకు సంబంధించి నిధులు కేటాయింపు ఖర్చు మిగులుపోయినటువంటి నిధులను సమీక్ష చేసి ఎక్కడైతే గ్యాప్ ఉందో ఆ గ్యాప్ ను పూర్తి చేసేందుకు సమావేశాలు నిర్వహించాలని సంవత్సర కాలంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేసిన వాటిని సామాజిక తనిఖీ చేయాలని అన్నారు. అడపా మోహన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి మరియు వివిధ శాఖ అధికారులు సమన్వయంతో వారికి ఉన్న అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలు ఏర్పాటు కోసం మండల స్థాయిలో జిల్లా స్థాయిలో కార్యక్రమాలు రూపొందించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మల్లెల అశోక్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కాలపరిమితిని కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 7ను స్వాగతిస్తూ రాబోయే కాలంలో ఈ చట్టంపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా ఏర్పాటుచేసి దళిత గిరిజన కులాల అభివృద్ధి కోసం వారి సాధికారత కోసం పనిచేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పోలే పోగు రాములు ,మేడే వెంకటరమణ, గడ్డిపర్తి కోటి రత్నం, మెడ బలిమి సాంబశివ, తదితరులు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్టూడెంట్ అభ్యాసన ప్రక్రియను మెరుగ్గా చేస్తున్న లీడ్




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : అంతర్జాతీయ ప్రమాణాలుగల పాఠ్యప్రణాళికతో, మల్టీమోడల్ బోధన అభ్యసన పద్ధతులతో, టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలతో నెప్ 2020కి అనుగుణమైనది లీడ్ ఇంటగ్రేటెడ్ స్కూల్ సిస్టం.లోతుగా కాన్సెప్టులను అర్థం చేసుకోవడంలో, అన్ని సబ్జెక్టులలో నైపుణ్యం సాధించడంలోనూ విద్యార్థులకు తోడుగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్లోని లీడ్ పవర్డ్ స్కూళ్లలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో, కోవిడ్ సంబంధిత సవాళ్లు ఉన్నా సరే, దాదాపు 20 శాతం మేర స్టూడెంట్ అభ్యసన ఫలితాలను మెరుగు చేయగలిగింది. ఆంధ్రప్రదేశ్ లోని 240కి పైగా స్కూళ్లలో లీడ్ యొక్క ఇంటెగ్రేటెడ్ స్కూల్ సిస్టం ఇప్పటికే అమలు చేయడం ద్వారా రాష్ట్రంలో 90 వేల మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతోంది. అంతకుమించి 2500 పైగా మందికి పైగా టీచర్లు ఇప్పటికే లీడ్ ద్వారా శిక్షణ పొంది సర్టిఫై అయ్యారని లీడ్ కో–ఫౌండర్, లీడ్ సుమీత్ మెహతా పేర్కొన్నారు.

## అంబేద్కర్ కోనసీమ జిల్లా పేరుపై చెలరేగిన అల్లరి కేసులను త్వరలోనే ఎత్తివేస్తాం: మిథున్ రెడ్డి



ముమ్మిడివరం మార్చి06 ప్రజాపాలన ప్రతినిధి. :అంబేద్కర్ కోనసీమ జిల్లా పేరుపై సెల రేగిన అల్లరి కేసులను త్వరలోనే ఎత్తివేస్తున్నాం అనిపెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రకటించారు.సోమవారం ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్ళరేవు మండలం పిల్లంక రెస్టారెంట్ లో ఉభయగోదావరి జిల్లాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రుల సమావేశం నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలతో ముఖ్య నాయకులు తో పార్టీ కార్యచరణ ప్రణాళికలను చర్చించారు.ఈ సందర్భంగాకోనసీమ అల్లర్ల కేసులకు త్వరలో ముగింపు పలకబోతున్నాం, అంటూ ప్రెస్ మీట్ లో మిథున్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే కుల పెద్దలను తీసుకుని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ను కలిసి అల్లర్లు కేసులను వెత్తి వేస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మరియు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు జడ్పీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ గెలిచిన వెంటనే పక్క ఇల్లు నిర్మిస్తాం: పాఠం శెట్టి సూర్యచంద్ర



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి: జనం కోసం జనసేన 4052వ రోజులో భాగంగా జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గం మాట్లాడుతూ గోకవరం మండలం కామరాజుపేట గ్రామం దుర్గా కాలనీ సెంటర్లో మూడు తాటాకిళ్ళు అగ్ని ప్రమాదానికి గురవడం వల్ల వారి కుటుంబాల వద్దకు వెళ్లి వారికి ధైర్యాన్ని చెప్పడం జరిగింది .జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే జగ్గంపేట నియోజకవర్గంలో ఒక తాటాకుళ్ళు కూడా లేకుండా చేస్తానని ఆయన అన్నారు. అలాగే ఈ గ్రామంలో మంచినీటి కొరత ఉందని ప్రజలు చెబుతున్నారు వారి సమస్యను కూడా పరిష్కరిస్తామని సూర్యచంద్ర అన్నారు .కట్టు బట్టలతో ఉన్న ఈ కుటుంబానికి జనసేన అండగా ఉంటుందని. ప్రభుత్వం వెంటనే స్పందించివారికుటుంబాలకుసహాయంఅందించాలని అన్నారు.

## ప్రారంభమైన చలివేంద్రాలు.. మజ్జిగ పంపిణీ చేసిన సామినేని వెంకటకృష్ణ ప్రసాద్



జగ్గయ్యపేట మార్చి 6 ప్రజాపాలన ప్రతినిధి: ఈసారి ఎండ వేడిమి ఫిబ్రవరి మాసాంతంలోనే మొదలై ప్రస్తు తం బాగా పెరిగిపోయిన నేపథ్యంలో పట్టణంలోని వాసవి కపుల్స్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభిం చారు ఈ చలివేంద్ర ప్రారంభానికి ముఖ్య అతిథులు గా సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొని మజ్జిగను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గ్రామాల నుంచి పట్టణానికి వచ్చే ప్రజలకు ఈ చలివేంద్రాలు దాహం తీరుస్తూ ఎండ నుంచి ఉ పశ మనాన్ని ఇస్తాయని అన్నారు,కొన్నిచోట్ల కుల సం ఘాలు,వృత్తి సంఘాలు,ప్రభుత్వ శాఖలు వ్యక్తిగతం గా చదివేంద్రాలను ఏర్పాటు చేసి బాటసారులకు రో జంతా నీరు అందిస్తారని అన్నారు వాసవి కపుల్స్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించడం సం తోషంగా ఉందని తెలిపారు.వారు గతంలో కూడా ఎ న్నో సేవా కార్యక్రమాలను అందించారని ఈ సందర్భం గా తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నూకల సాంబ,వాణిజ్య విభాగం అధ్యక్షులు చారుగుండ్ల కొం డ,వాసవి కపుల్స్ ప్రెసిడెంట్ కొత్త రమేష్ కుమార్, సె క్రెటరీ పెనుమూరి సత్యనారాయణ,కోశాధికారి గోను గుంట్ల ధనుంజయ, వాసవి కపుల్స్ గౌరవ అధ్యక్షులు కొత్త పురుషోత్తం,కొత్త కృష్ణారావు,కర్లపాటి కొండ,రాము తదితర వాసవి కపుల్స్ సభ్యులు పాల్గొన్నారు.

## చంద్ర గోవర్ధన్ రావు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పరామర్శ



నందిగామ మార్చి 6 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ శి వారు ఆర్.యస్ గార్డెన్స్ లో కమ్మవారిపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్ర గోవర్ధన్ రావు సంస్మరణ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని, ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారుఅనంతరం వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు, ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రె స్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్





జగ్గయ్యపేట మార్చి 6 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణం లోని మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో గత రెండు వందల రోజులకు పైగా పే ద లకు ఆహారాన్ని అందించే గొప్పఉద్దేశంతో అన్నా క్యాంటీన్ ను నడిపిస్తున్నారు. అదే క్రమంలో సోమ వారం కూడా అన్నా క్యాంటీన్ ను ఆయన వితరణ తో ఆహారాన్ని అందించారుఈ అన్నదాన కార్యక్రమా న్ని మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధ కృష్ణ, పద్మనాభుని కుటుంబరావు, బొందుల బాలాజీ సింగ్, కేళి నాగేశ్వ రరావులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కొర్ర కూ టి సైదులు,రచ్చ శ్రీను, నున్న సాయి, కంబాల రవి, న రెడ్ల జయ రెడ్డి ,షేక్ నాగులుమీర , సురేష్, సుబ్బు, తదితరులు పాల్గొన్నారు

## రేణిగుంట మండలం నందు భాజపా విస్తృతంగా ఎంఎల్ సి ఎన్నికల ప్రచారం

శ్రీకాళహస్తి ప్రజాపాలన న్యూస్: భారతీయ జనతా పార్టీ రేణిగుంట మండల పార్టీ నేతలు 06.03. 2023 తేది సోమవారం ఉదయం 9.30 ని.ల నుంచి రేణిగుంట మండలంలోని ఆర్ మల్లవరం పంచాయతీ, డి. పి. కండ్రిగ గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పట్టభద్రుల ఎం. ఎల్. సి. ఎన్నికల ప్రచారంలో భాగంగా తూర్పు రాయసీమ ఎం ఎల్ సి అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎం ఎల్ సి గా గెలిపించాలని కొరడమైనది.దయాకర్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించినట్లైతే తూర్పు రాయలసీమ నియోజకవర్గ పరిధిలోని అన్ని సంస్థల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయగలరని, అదేవిధంగా సమాజంలో మార్పుకోసం నిత్యము కృషి చేయగలరు. చదువుకునే రోజుల్లో కూడా విద్యార్థి సంఘాలలో చురుగ్గా పాల్గొని, అభివృద్ధి కోసం పోరాటాయోధుడుగా పేరు గాంచిన దయాకర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో పట్టభద్రుల ఎం ఎల్ సి గా ఎన్నుకోవాలని రేణిగుంట మండల కమిటీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధర్మారెడ్డి బొబ్బిలిరెడ్డి, మండల పార్టీ ఇంచార్జ్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మాజీ అధ్యక్షులు లక్ష్మంగారి రమణ రెడ్డి, మండల దళితమోర్చా అధ్యక్షులు మద్దాల రమేష్ మొదలైనవారు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం నిత్యాన్నదాన పథకంకు విరాళం



శ్రీకాలహస్తి ప్రజాపాలన న్యూస్:శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం నిత్యాన్నదాన పథకము విరాళంగా సూళ్లూరుపేట వాస్తవ్యులు కే.రఘురామయ్య గారు మరియు కుటుంబ సభ్యులు కలిసి రూ.50,016/- (యాభై వేల పదహారు రూపాయలు) శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసరావు అందజేశారులివారికి ఆలయ చైర్మన్ గారు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయించి స్వామి-అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఏపిఆర్ఓ సుధాకర్ విరాళం కౌంటర్ అధికారులు దేవస్థానం ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాథుడికి కలంకారి వైభరత్న అవార్డు



శ్రీకాళహస్తి : ప్రజాపాలన న్యూస్: హస్తకళలకు కలంకారీ కలలకు పుట్టినిల్లు శ్రీకాళహస్తి అటువంటి పుణ్యక్షేత్రంలో ఎందరో మహానుభావుల కుంచం నుంచి అద్భుతంగా తయారైన కలంకారీ కలలకు జాతీయ స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది అటువంటి కలంకారిలో కలలో విశ్వనాథ రెడ్డికి గతంలోనే జాతీయ అవార్డు రాష్ట్రపతి అవార్డు వరించాయి 2023 ఉగాదికి పురస్కారాలలో రాష్ట్రస్థాయిలో అవార్డులు నిర్వహించిన సర్ సివి రామన్ అకాడమీ సేవా సంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తికు చెందిన విశ్వనాథ రెడ్డికి కలంకారి వైభవరత్న అవార్డు వరించింది ఈ అవార్డును సినీ ప్రముఖులు హీరో సుమన్ అకాడమీ సభ్యులు చేత అవార్డులను అందుకున్నారు ఈ సందర్భంగా విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు రావడంతో మరింత బాధ్యత పెరిగిందని కలంకారిలో శ్రీకాళహస్తి క్షేత్ర పేరును దేశ విదేశాల్లో పెంపొందించేందుకు గుర్తింపు తెచ్చే విధంగా కలంకారిలో రాణిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు సర్ వి రామన్ అకాడమీ సేవా సంస్కృతిక సంస్థ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉచిత వైద్య శిబిరం



ఏర్పేడు ప్రజా పాలన ప్రతినిధి: ఏర్పేడుకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్లీజ్ హాస్పిటల్ అమెరికన్ హాస్పిటల్ నందు సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచిత వైద్యం రోగులకు అందించడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి వందల సంఖ్యలో రోగులు వచ్చి వారి వారికి సంబంధించిన వ్యాధులకు గాను, పరీక్షలు మరియు టాబ్లెట్స్ తీసుకోవడం జరిగింది. ఇంతటి ఉచిత వైద్యం అందించినందుకు గాను రోగులు డైరెక్టర్ ఏమో గారికి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఈ వైద్యం ఇంకా బాగా అభివృద్ధి చెందాలని మరియు పేదలకు మరింత చేరువుగా వైద్యం అందించాలని ప్రజలు ఆసుపత్రి వర్గాల వారికి తెలుపుకున్నారు. ఆసుపత్రి ఉద్యోగి అయిన రవి గారు ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకునేటట్లుగా ఆయన కృషి ఎంతో అభినందనీయం.

## సీఎం జగన్ కి వెయ్యి రెట్లు పెరిగిన ప్రజాదరణ: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మూడున్నరేళ్లలో ప్రజాదరణ వెయ్యి రెట్లు పెరిగిందని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. సోమవారం 64 వ డివిజన్ 285 వ వార్డు సచివాలయ పరిధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మతో కలిసి ఆయన హాజరయ్యారు. కండ్రికలో విస్తృతంగా పర్యటించి 264 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు, మహిళలు హారతులు పట్టారు. మూడున్నరేళ్ల వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి చేసిన మేలును గడప గడపలో పుస్తక రూపంలో మల్లాది విష్ణు వివరించారు. సచివాలయ పరిధిలో 1,229 ఇళ్లు ఉండగా 3,580 మంది జనాభా ఉన్నట్లు తెలిపారు. వీరిలో 2,446 మంది లబ్ధిదారులకు ఇప్పటివరకు 7 కోట్ల 40 లక్షల 7వేల 87 రూపాయల సంక్షేమాన్ని అందించినట్లు చెప్పారు. నవరత్నాల పథకాల ద్వారా ప్రభుత్వం అందించే సాయాన్ని జీవనోపాధి మార్గాలను మెరుగుపరుచుకునేందుకు వినియోగించుకోవాలని సూచించారు. అలాగే తమ నివాసాలు శిథిలావస్థకు చేరిన పలువురు స్థానికులు ప్రభుత్వ సాయం కోసం కోరగా.. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. లక్షా 80 వేల ఆర్థిక సాయాన్ని అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు.కార్యక్రమంలో డీఈలు గురునాథం, రామకృష్ణ, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, నాయకులు యరగొర్ల శ్రీరాములు, ఎస్.కె.ఇస్మాయిల్, జిల్లెల్ల శివ, మేడా రమేష్, పందిరి వాసు, కొక్కిలిగడ్డ నాని, తాండవ కోటి, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల రేషన్ బియ్యం వైసీపీ పాలవుతున్నాయి

**వైసీపీ నాయకుల అక్రమ రేషన్ తరలింపు పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన డా.చదలవాడ**



నరసరావుపేట: పేదలకు ఇవ్వవలసిన రేషన్ బియ్యం వైసిపి నాయకులు దోచుకుంటున్నారని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఘాటుగా విమర్శించారు సోమవారం నాడు జరిగిన స్పందన కార్యక్రమంలో వైసీపీ నాయకుల అవినీతి అక్రమాల నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ కు ఫిర్యాదు చేశారు.అనంతరం డా.చదలవాడ మాట్లాడుతూ...వైసీపీ నాయకుల ల్యాండ్,శాండ్,మైన్,వైన్, మాఫియాతో దోచుకున్నది చాలక పేద ప్రజల రేషన్ బియ్యాన్ని అడ్డదారుల్లో అమ్ముకొని పంది కొక్కుల్లా తింటున్నారని విమర్శించారు.వైసీపీ నాయకులు అక్రమ రేషన్ రవాణా పై ,అక్రమంగా రేషన్ నిల్వ ఉంచిన స్వప్న ట్రేడర్స్,కామదేను రైస్ మిల్లుల పై ఫిర్యాదు చేసిన కలెక్టర్ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వైసీపీ నాయకుల అక్రమ రేషన్ రవాణ చేస్తూ పెద్దరెడ్డిపాలెం గ్రామం వద్ద స్కూల్ పిల్లవాణ్ణి అక్రమ రేషన్ రవాణా చేస్తున్న వ్యాను ఢీకొని చనిపోయాడని పోలీసులు దీని పై ఎటువంటి చర్య తీసుకోకపోవడం దారుణమన్నారు.విద్యార్థి మరణం ముమ్మాటికి ప్రభుత్వ హత్యానేనని ఆరోపించారు.వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరసరావుపేట మున్సిపాలిటీలో నిధులను దోచుకుంటున్నారని నిధుల దురాక్రమనకు సహకరించలేదని మున్సిపల్ కమిషనర్లను పదే పదే మారుస్తున్నారని నాలుగేళ్ల పాలనలో ఐదు మంది కమిషనర్లను మార్చారన్నారు.నరసరావుపేట మున్సిపాలిటీకి పన్నుల రూపాన 8 కోట్ల ఆదాయం వస్తుందని 8 కోట్లను ఎలా ఖర్చుపెడుతున్నారని రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ వేసిన మున్సిపల్ అధికారులు స్పందించట్లేదని వాపోయారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన టీట్కో ఇళ్లలు లబ్ధిదారులకు కేటాయించకుండా వైసీపీ నాయకులు ఇబ్బందులకు గురి చేయడాన్ని డా??చదలవాడ తప్పుపట్టారు.ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తన అనుచరులతో ప్రభుత్వ పథకాలలో,మున్సిపల్ నిధులలో వాటాలకు సహకరించని ప్రభుత్వ ఉద్యోగులను బదిలీ చేస్తున్నారని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నన్ షరీఫ్,మాబు,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న హెూమ్ మంత్రి



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో కలింగపేటలో జరిగిన శ్రీ రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో హెూం మరియు విపత్తు నిర్వహణ శాఖ మాత్యులు డా.తానేటి వనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, స్థానిక వైస్సార్సీపీ నాయకులు హెూంమంత్రి కి ఘన స్వాగతం పలికారు. వేద మంత్రాలతో పురోహితులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో హెూంమంత్రి వనిత పాల్గొనడం జరిగింది. గ్రామ ప్రజల కష్టాలు, భయాలు తొలగి , ప్రతి ఒక్కరూ సంతోషంగా జీవించాలని ప్రార్తించినట్లు హెూంమంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మంత్రివర్యులు పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం అందించారు.

## స్పందన కార్యక్రమానికి 163 ఫిర్యాదులు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మార్చి 6 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా నరసరావు పేట కలెక్టరేట్ కార్యాలయం లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్పందన కాన్ఫరెన్సు హాల్ లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరష్కార వేదిక (స్పందన) జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ప్రజలు నుంచి వస్తున్న అర్జీలను స్వీకరించి, పరిశీలించిన వెంటనే వారికి పరష్కార మార్గం చూపాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి జిల్లా అధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ప్రజల నుంచి అర్జీలను (ఫిర్యాదుల రూపంలో) స్వీకరించారు. వాటిని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ కు పంపి పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 163 వినతులను ప్రజల నుంచి స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, డి.ఆర్.ఓ వినాయకం లు జిల్లా అధికారులకు సూచించారు. సంబంధిత అధికారులకు పంపి వెంటనే పరిష్కరించాలని స్పందన అర్జీలను ఇచ్చేందుకు వచ్చిన ప్రజలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శాశ్వత సభ్యులు మద్ది రామచంద్ర రావు,మద్ది రామ బ్రంహ్మానందరావుల సహకారంతో సుమారు 250 మందికి ఉచిత అన్నదానం నిర్వహించారు. అన్నదానం చేసిన దాతలను జిల్లా కలెక్టరేట్ ద్వారా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం,పలువురు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్రావు



నందిగామ మార్చ్ 6 ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రవ్యా ప్తంగా ప్రతి సోమవారం ప్రభుత్వం నిర్వహించే స్పం దన కార్యక్రమంలో భాగంగా ఈ సోమవారం కూడా స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు ఆర్డీవో రవీందర్రా వు ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మొత్తం 8 స్పందన అర్జీలు వచ్చి ఉన్నవనివాటిలో4-రెవెన్యూ డిపార్ట్మెంట్1- పోలీస్ డిపార్ట్మెంట్3- పంచాయతీ డిపార్ట్మెంట్ కు సంబందిం చిన అర్జీలని తెలిపారు. ఈ వచ్చిన అర్జీలకు త్వరిత గతిన పరిష్కారం చూపించే దిశగా అడుగులు వేస్తా నని రవీందర్రావు ఒక ప్రకటనలో తెలిపారు

## రక్తదానం చేయండి.. ఆరోగ్యంగా ఉండండి



కారంపూడి.. మార్చ్ 06...ప్రజా పాలన ...ప్రతినిధి :గురజాల పట్టణంలోని అనారోగ్యం కారణంగా అర్జెంటుగా బి నెగిటివ్ బ్లడ్ కావాలని మిత్రుల ద్వారా కోరగా కారంపుడి కి చెందిన శ్రీకాంత్ నాది బి నెగటివ్ బ్లడ్ నేను ఇస్తాను అని సహృదయం తో ఆయన చేస్తున్న పనిని కూడా పక్కనపెట్టి గురజాల వెళ్లి బ్లడ్ డొనేట్ చేశారు వారి మాట్లాడుతూ ప్రతి మానవుడు రక్తదానం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని మీరు కూడా ప్రాణాలు కాపాడినట్టు ఉంటుందని వారు అన్నారు పలువురు శ్రీకాంత్ కు అభినందనలు తెలియజేశారు.

అందరి అభిమానులు నన్ను ఆదరిస్తారు, అభిమానిస్తారు

## రాజమండ్రిలో హీరో సంపూర్ణేష్ బాబు సందడి



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి:సినీ పరిశ్రమలోని అందరు హీరోల అభిమానులు తనను అభిమానించి ఆదరిస్తారని హృదయ కాలేయం హీరో, బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు సంతోషం వ్యక్తం చేశారు.రాజమండ్రి వి.టి.ఇంగ్లీషు మీడియం హైస్కూలు పక్కన ఉన్న శంకర్ జ్యూయలర్స్ ను సోమవారం మధ్యాహ్నం సంపూర్ణేష్ బాబు సందర్శించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ త్వరలో మూడు సినిమాలు చేస్తున్నట్లు చెప్పారు.హృదయ కాలేయం దర్శకుడు సాయి రాజేష్ తో మళ్ళీ కలిసి పనిచేస్తానని చెప్పారు.రాజమండ్రి ప్రజల ఆత్మీయత, ఆప్యాయత అనురాగం మర్చిపోలేనని సంపూర్ణేష్ బాబు చెప్పారు.ఈ నగరం తన సొంత ఊరులా అనిపిస్తుందన్నారు.శంకర్ జ్యూయలర్స్ అధినేత ధవళేశ్వరపు రవి శంకర్ మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ పేరు ప్రఖ్యాతులు పొందిన హీరో సంపూర్ణేష్ బాబు విశ్వ బ్రాహ్మణుల ముద్దుబిడ్డ అని కొనియాడారు. రాబోయే సినిమాలన్నీ పెద్ద హిట్టవ్వాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ధవళేశ్వరపు మాధురి, పొడుగు శ్రీను, లక్కోజి వీరభద్రస్వామి,పాలవలస బాబ్జి, బంపోలు త్రిమూర్తులు,వరదా వీరభద్రరావు,దార్ల శ్రీను,కమ్మోజు దుర్గారావు,గండేబత్తుల శ్యామ్,మండా శివ తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారక రామారావు,డాక్టర్ కోడెల శివ ప్రసాద్ రావుల విగ్రహా విష్కరణ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 6 (ప్రజాపాలన ప్రతినిధి): సత్తెనపల్లి నియోజకవర్గంలోని పెద్ద మక్కెన గ్రామంలో తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు,నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావుల విగ్రహాలను నూతనంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ....నరసరావుపేట నియోజకవర్గానికి కోడెల శివప్రసాద్ రావు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు.కోడెల చేసిన అభివృద్ధి తప్ప నరసరావుపేట అభివృద్ధికి వైసీపీ ఎమ్మెల్యే చేసిందేమీ లేదని విమర్శించారు.త్రికోటేశ్వర స్వామి ఆలయాన్ని తీర్చిదిద్ది రాష్ట్రంలో ఉన్న శైవ దేవాలయాల్లో కోటప్పకొండ ఒకటిగా కోడెల గుర్తింపు తెచ్చారన్నారు.ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వేరే వారికీ పుట్టిన బిడ్డకు తను తండ్రినని చెప్పుకుంటున్నారని నరసరావుపేట నియోజకవర్గాన్ని,త్రికోటేశ్వర స్వామి ఆలయాన్ని కోడెల అభివృద్ధి చేస్తే ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తాను అభివృద్ధి చేశానని సిగ్గు లేకుండా చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు.అక్రమ అరెస్టులు,అబద్ధపు అవినీతి ఆరోపణలతో వైసీపీ ప్రభుత్వం,పోలీసులు కలిసి కోడెలను ఆత్మక్షోభకు గురి చేసి ఆత్మహత్యకు ప్రేరేపించారని మండి పడ్డారు.తాను కోడెల ప్రోత్సాహంతోనే నరసరావుపేట రాజకీయాల్లోకి వచ్చానని డా.కోడెలల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సినీ హీరో నారా రోహిత్,పల్నాడు జిల్లా అధ్యక్షులు,వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వి ఆంజనేయులు,కోడెల శివరాం,కోడెల కుటుంబ సభ్యులు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఊపందుకున్న వలసల పర్వం తెదేపాను వీడి పలు వురు వైసీపీలోకి చేరిక



జగ్గయ్యపేట మార్చి 6 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణ పరిధిలో స్థానిక చెరువు బజారుకు చెందిన చింతల సి నాయి,చింతల గోపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైసోమవారం నియోజక వర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబుసమక్షంలో కౌన్సి లర్ తన్నీరు నాగేంద్ర ఆధ్వర్యంలో ప్రతిపక్ష టిడిపిని వీడి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారుఅ నతరం ప్రసాద్ బాబువారికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారుఈ కార్యక్రమంలో తన్నీరు నాగేం ద్ర,వేముల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చాన్నాళ్లకు అభిరామ్ అహింస!



దివంగత రామానాయుడు మనవడు..నిర్మాత సురేష్ బాబు తనయుడు అభిరామ్ దగ్గుబాటిని 'అహింస' చిత్రంతో దర్శకుడు తేజ హీరోగా పరిచయం చేస్తున్న సంగతి తెలిసిందే. గ్రామీణ నేపథ్యంలో సాగే స్టోరీ ఇది. తేజ మార్క్ చిత్రంగా ఇప్పటికే పోస్టర్లు..ప్రచార చిత్రాలతో క్లారిటీ వచ్చేసింది. నిన్నిటి రోజున రిలీజ్ చేసిన అభిరామ్..గీతిక ఫోటోల్లో పల్లెవాసన ఘుమాయించింది. అయితే ఈ సినిమా ప్రారంభమై చాలా కాలమవుతోంది. చిత్రీకరణ కూడా పూర్తయింది.కానీ రిలీజ్ కి నోచుకోవడం లేదని మీడియా కథనాలు అంతకంతకు వైరల్ గా మారిన తరుణంలో నిన్నటి రోజున యూనిట్ కొత్త రిలీజ్ తేదీని ప్రకటించింది. ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలిపారు.అయితే ఈ డిలే ఎందుకన్నది క్లారిటీ లేదు. సీత తర్వాత తేజ వెంకేటష్ తో సినిమా అనుకున్నారు. కానీ అది సాధ్యం కాకపోవడంతో అభిరామ్ రంగంలోకి దిగాడు.పరిశ్రమలో నిర్మాతగా కొనసాగాలా? హీరోగా రాణించాలా? అన్న డైలమాలో ఉన్న అభిరామ్ అనూహ్యంగా తేజ ఎంట్రీతో హీరో అవుతున్నాడు. తేజ పరిచయం చేసిన నటులు పరిశ్రమలో బాగా రాణించిన సంగతి తెలిసిందే. ఆ కోవలోనే తేజపై నమ్మకంతో సురేష్ బాబు కుమారుడి బాధ్యతలు ఆయనకి అప్పగించారు. ఆ వెంటనే కథ సిద్ధం కావడం..ప్రాజెక్ట్ పట్టాలెక్కడం అంతా వేగంగానే జరిగింది.అయితే మధ్యలో కొంత డిలే జరగడంతో రిలీజ్ ఆలస్యమైనట్లు తెలుస్తోంది. అయితే ఈ డిలే కారణంగా సినిమా రిలీజ్ అవుతుందా? లేదా? అన్న సందేహాలు తెరపైకి వచ్చాయి. అయితే అన్నింటిని నిన్నటి ప్రకటనతో ఫుల్ స్టాప్ పడింది. అభిరామ్ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇక్కడ నుంచి తరుచుగా మీడియాలో అభిరామ్ పేరు మారుమ్రోగిపోతుంది.తొలి సినిమా కాబట్టి గ్రాండ్ గా వెల్కమ్ ఈవెంట్ చేసే ఛాన్స్ ఉంది. అలాగే సినిమాకి సంబంధించి పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలకు సురేష్ బాబు చొరవ తీసుకుంటారు. ఇంట్లో స్టార్స్ సహా పరిశ్రమ స్టార్ హీరోలందర్నీ తనయుడి కోసం స్టేజ్ ఎక్కించే అవకాశం ఉంది.

# ఆస్కార్ అవార్డ్ విన్నర్ తో సూపర్ స్టార్!



సూపర్ స్టార్ మహేష్ బాబు తన లేటెస్ట్ మెకోవర్ తో ఫ్యాన్స్ ను సంతోష పరుస్తున్నాడు. తన లేటెస్ట్ స్టన్నింగ్ లుక్ తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాడు. బ్యాక్ టు బ్యాక్ హిట్స్‌తో ఈ నటుడు తన కెరీర్‌లో టాప్ ఫామ్‌లో ఉన్నాడు. సూపర్ స్టార్ మహేష్ బాబు తదుపరి చిత్రం మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తో. ఇది ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్టైనర్. ఈరోజు హైదరాబాద్‌లో జరిగిన టెన్నిస్ ప్లేయర్ సానియా మీర్జా రిటైర్మెంట్ బాష్‌కు టాలీవుడ్ స్టార్ నటుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆస్కార్ అవార్డు గ్రహీత, మ్యూజిక్ డైరెక్టర్ ఎఆర్ రెహమాన్ కూడా పాల్గొన్నారు. ఈ ఈవెంట్ నుండి ఎఆర్ రెహమాన్ మరియు మహేష్ బాబుల లవ్లీ సెల్ఫీ ఇప్పటికే ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. 2004 లో విడుదలైన మహేష్ బాబు యొక్క నాని చిత్రానికి %ూా=% రెహమాన్ సౌండ్‌ట్రాక్‌లను అందించారు. సినిమా నిరాశపరిచినప్పటికీ, ఫ్యాన్స్ ఇప్పటికీ పాటలను లూప్ మోడ్‌లో వింటారు. ఈ చిత్రం ఆన్‌లైన్‌లో కనిపించిన వెంటనే, అభిమానులు మరోసారి రెహమాన్‌తో కలిసి పని చేయమని మహేష్‌ను అడగడం ప్రారంభించారు.

# బాలయ్యతో బాలీవుడ్ భామ.. క్యారెక్టర్ అదే !



నందమూరి బాలకృష్ణ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కలయికలో సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఐతే, ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో బాలీవుడ్ భామ నోరా ఫతేహి ను తీసుకోవాలని ఆలోచిస్తున్నారట. ఈ పాత్ర నెగిటివ్ గా ఉంటుందని, ఈ పాత్రకి నోరా ఫతేహి అయితేనే సరైన న్యాయం జరుగుతుందని అనిల్ రావిపూడి భావిస్తున్నాడట. మరి నోరా ఫతేహి – బాలయ్య కలయికలో ఏ రేంజ్ సీన్స్ ఉంటాయో చూడాలి. ఈ సినిమా తెలంగాణ నేపథ్యంలో ఓ భారీ యాక్షన్ మూవీగా రాబోతుంది. పైగా ఈ సినిమాలో బాలయ్య పూర్తిగా తెలంగాణ మాండలికంలో డైలాగ్ లు చెప్పబోతున్నారు.అలాగే బాలయ్య క్యారెక్టర్ వెరీ పవర్ ఫుల్ గా ఉంటుందని, ముఖ్యంగా 60 ఏళ్ల వ్యక్తిగా బాలయ్య గెటప్ అండ్ సెటప్ అదిరిపోతోందని టాక్ నడుస్తోంది. ఇక కథ విషయానికి వస్తే.. ముప్పై ఏళ్ల వయసులో ఆవేశంలో చేసిన గొడవల కారణంగా హీరోకి 14 ఏళ్లు శిక్ష పడుతుందట. అలా జైలు నుంచి అరవై ఏళ్ల వయసులో విడుదలైన హీరో జీవితంలో చోటు చేసుకునే సంఘటనల ఆధారంగా ఈ సినిమా సాగుతుందట. మొత్తానికి అనిల్ – బాలయ్య కలయికలో సినిమా అనగానే ఈ సినిమా పై భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి

# ఎన్.టి.ఆర్ ఫిట్నెస్ అంటే అలానే ఉంటుంది..!



యంగ్ టైగర్ ఫిట్నెస్ గురించి ఆర్.ఆర్.ఆర్ డైరెక్టర్ రాజమౌళి ప్రత్యేకంగా చెప్పుకొచ్చారు. ఆర్.ఆర్.ఆర్ సినిమా ప్రపంచవ్యాప్తంగా సినీ లవర్స్ ని ఆకట్టుకుంటుంది. హాలీవుడ్ ఆడియన్స్ కూడా ఈ సినిమా చూసి ఫిదా అవుతున్నారు. ఒక తెలుగు సినిమాకు ఇంటర్నేషనల్ లెవెల్ లో ఇలాంటి గుర్తింపు రావడం అన్నది సాధారణమైన విషయం కాదు. ఇక మార్చ్ 12న జరుగనున్న 95వ ఆస్కార్ వేడుకల్లో కూడా ఆర్.ఆర్.ఆర్ టీం పాల్గొంటుంది. సినిమా లోని నాటు నాటు సాంగ్ ఆస్కార్ నామినేషన్స్ లో ఉన్న విషయం తెలిసిందే.ఇక యూఎస్ లో ఆర్.ఆర్.ఆర్ అనుభవాలను మీడియాతో పంచుకున్న రాజమౌళి ఎన్.టి.ఆర్ ఫిట్నెస్ గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. తారక్ తో అడివిలో సీన్ చేసేప్పుడు యాక్షన్ కొరియోగ్రాఫర్ ముందు ఆ స్టంట్ చేసి చూపించగా అతని కన్నా వేగంగా ఎన్.టి.ఆర్ పరుగెత్తాడని దాన్ని కెమెరాలో క్యాప్చర్ చేయడం కష్టం అనిపించిందని.నటనలోనే కాదు ఫిట్ నెస్ లో కూడా ఎన్.టి.ఆర్ పర్ఫెక్ట్ అని అన్నారు రాజమౌళి. పర్ఫెక్ట్ డైట్ మెయింటైన్ చేయడం వల్లే ఎన్.టి.ఆర్ అలా చేయగలుతున్నారని చెప్పారు రాజమౌళి.ఆర్.ఆర్.ఆర్ సినిమాలో కొమురం భీమ్ పాత్రలో ఎన్.టి.ఆర్ అదరగొట్టేశారు. ఇప్పటికే భీం పాత్రలోని తారక్ నటనతో వరల్డ్ సినీ లవర్స్ అంతా ఫిదా అవగా ఆర్.ఆర్.ఆర్ లో చరణ్ ఎన్.టి.ఆర్ ఇద్దరు పోటీ పడి మరీ నటించారు.మెగా నందమూరి కాంబో సినిమా ఫ్యాన్స్ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఆర్.ఆర్.ఆర్ తీశాడు రాజమౌళి. సినిమా కమర్షియల్ గా సూపర్ సక్సెస్ అందుకోవడమే కాకుండా ఎన్నో ఇంటర్నేషనల్ అవార్డులను సైతం అందుకుంటుంది.ఆర్.ఆర్.ఆర్ తర్వాత ఎన్.టి.ఆర్ చరణ్ ఇద్దరు హీరోలు చేసే సినిమాల మీద హాలీవుడ్ ప్రేక్షకుల ఆసక్తి ఉండనుంది. ట్రిపుల్ ఆర్ తర్వాత చరణ్ శంకర్ డైరెక్షన్ లో సినిమా చేస్తుండగా.. ఎన్.టి.ఆర్ కొరటాల శివ డైరెక్షన్ లో సినిమా ఫిక్స్ చేసుకున్నారు.

# రవితేజ "రావణాసుర" టీజర్ పై డైరెక్టర్ బాబీ కామెంట్స్!



మాస్ మహారాజా రవితేజ ధమాకా చిత్రం లాంటి బ్లాక్ బస్టర్ సక్సెస్ తర్వాత అదే దూకుడు కొనసాగిస్తున్నారు. రవితేజ టైటిల్ రోల్ లో డైరెక్టర్ సుధీర్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం రావణాసుర. ఈ చిత్రం కి సంబంధించిన టీజర్ ను నేడు చిత్ర యూనిట్ విడుదల చేయడం జరిగింది. మాస్ మహారాజా డిఫెరెంట్ షేడ్స్ తో ఉన్న ఈ టీజర్ ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ టీజర్ ను చూసిన డైరెక్టర్ బాబీ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.రావణాసుర టీజర్ సూపర్ అంటూ చెప్పుకొచ్చారు. మాస్ మహారాజా రవితేజ మల్టీ షేడెడ్ క్యారెక్టర్ లో సూపర్ గా చేశారు. బిగ్ స్క్రీన్ పై థ్రిల్ ను ఎంజాయ్ చేయడానికి వెయిట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. డైరెక్టర్ సుధీర్ వర్మ కి, చిత్ర యూనిట్ కి బెస్ట్ విషెస్ తెలిపారు. అను ఇమ్మాన్యుయేల్, ఫరియా అబ్దుల్లా, మేఘా ఆకాష్, దివ్యాంశ కౌశిక్ మరియు పూజిత పొన్నాడ లు ఈ చిత్రం లో లేడీ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు.రావు రమేష్, మురళీ శర్మ, సంపత్ రాజ్, నితిన్ మెహతా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్ మరియు %=% టీమ్‌వర్క్స్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ మరియు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గా ఏప్రిల్ 7, 2023 న గ్రాండ్ గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# తెరపై అతిధులు అదరగొడుతున్నారు!



సౌత్ సినిమా ట్రెండ్ మారిందిప్పుడు. తెరపై హీరో ఒక్కడే కాదు..ఆయనతో పాటు తెరను పంచుకోవడానికి మిగతా స్టార్ హీరోలు సిద్ధంగా ఉంటున్నారు. తద్వారా సినిమాకి పెద్ద ఎత్తున జరుగుతుంది. ఇది సౌత్ సహా టాలీవుడ్ లో కొత్త ట్రెండ్ లా మారింది. ఆమధ్య రిలీజ్ అయిన 'గాడ్ ఫాదర్' చిత్రంలో బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ అతిధి పాత్రలో మెప్పించిన సంగతి తెలిసిందే. సల్మాన్ ఎంట్రీ తో ఈలలతో ఒక్కసారిగా థియేటర్ దద్దరిల్లింది.అలాగని సల్మాన్ రుణం చిరంజీవి ఉంచుకోవడం లేదు. ఆయన కుమారుడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ భాయ్ తాజా సినిమా 'కీసికా భాయ్..కీసికా జాన్' చిత్రలో చరణ్ కూడా గెస్ట్ పాత్ర పోషిస్తున్నాడు. బాలీవుడ్ కి ఇప్పటికే చరణ్ 'జంజీర్' తో పరిచయం. అటుపై 'ఆర్ ఆర్ ఆర్' సక్సెస్ తో అక్కడా పెద్ద స్టార్ అయ్యారు. ఆరకంగా భాయ్ సినిమా హిందీ మార్కెట్ కి చరణ్ దొహదపడుతున్నారు. అలాగే ఇటీవల రిలీజ్ అయిన 'వాల్తేరు వీరయ్య'లో మాస్ రాజా రవితేజ కూడా కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే.రవితేజ పెద్ద స్టార్ అయిన తర్వాత మరో స్టార్ చిత్రంలో భాగం అవ్వడం ఇదే తొలిసారి. దీంతో రాజా ఇమేజ్ బాక్సాపీస్ వద్ద వర్కౌట్ అయింది. ఇప్పుడు రవితేజ కోరితే చిరంజీవి సైతం నో చెప్పే ఛాన్స్ లేదు. ఇక సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తోన్న 'జైలర్' చిత్రంలో మోహన్ లాల్..శివరాజ్ కుమార్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. వేరే భాషల అగ్ర నటులు రజనీ సినిమాలో భాగం అవ్వడం ఇదే తొలిసారి.రజనీ ఇమేజ్ నే ఆకాశమంత. ఇప్పుడు స్టార్ కి తోడుగా వీళ్లిద్దరు కూడా భాగమవ్వడంతో జైలర్ పై అంచనాలు శిఖరాన్ని మించి కనిపిస్తున్నాయి. అంతకు ముందు కమల్ హాసన్ కథానాయకుడిగా నటించిన 'విక్రమ్' సినిమాలో మరోస్టార్ సూర్య రోలెక్స్ పాత్రతో అదరగొట్టిన సంగతి తెలిసిందే. లోకేష్ కనగరాజ్ సినిమాటిక్ యూనిర్శలోకి సూర్యని తీసుకొచ్చి అక్కడ గెస్ట్ అప్పీరియన్స్ ఇచ్చారు.'ఢిల్లీ-2' లో అదే రోలెక్స్ ఏకంగా కథనే నడిపించబోతున్నాడు. అలాగే సూర్య నటించిన 'ఆకాశం నీ హద్దురా'ని బాలీవుడ్ లో అక్షయ్ కుమార్ రీమేక్ చేస్తున్నారు. ఇందులో కూడా సూర్య ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇలా ఒక స్టార్ సినిమాలో మరో స్టార్ నటించడం మార్కెట్ పరంగానూ కలిసొస్తుంది. ఆయా సినిమాలకు భారీ ఎత్తున ప్రీ రిలీజ్ బిజినెస్ జరుగుతుంది. భవిష్యత్ లో ఈ ట్రెండ్ మరింత ఎక్కువగా కనిపించనుంది.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com